ఈనాడు
మహబూబ్‌నగర్
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు


పైరు ఎండి.. కంటతడి

పెట్టుబడులు తిరిగిరాని పరిస్థితి

దిక్కుతోచని స్థితిలో మక్కరైతు

జడ్చర్ల మండలం గంగాపూర్‌లో పూర్తిగా ఎండిన మక్కచేను





ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 97,788 హెక్టార్లు కాగా.. ఈ ఖరీఫ్‌లో 91,892 హెక్టార్లలో పంట వేసినట్లు అధికారుల అంచనా. మొదట్లో అడపాదడపా మంచి వానలే పడటంతో ఎక్కువ మంది మొక్కజొన్న వేశారు. పంటకు చిన్నగా మొలకలు వచ్చాయి. తర్వాత పరిస్థితి ఒక్కసారిగా తారుమారు అయింది. రెండు నెలలుగా వర్షాలు లేకపోవడంతో మొక్కజొన్న ఎదగడం ఆగిపోయింది. మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి. కనీసం పూతదశకు కూడా చేరుకోలేదు. చాలా ప్రాంతాల్లో సాగునీరు లేకపోవడంతో రైతులు వర్షాలపైనే ఆధారపడ్డారు. వరుణుడు కరుణించకపోవడంతో ఇపుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే వందల హెక్టార్లలో మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయింది. రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసినా ఏమీ చేయలేని పరిస్థితి.

మహబూబ్‌నగర్ : మొక్కజొన్న రైతులు నిండా మునిగారు. అప్పులు చేసి పంట వేస్తే పూర్తిగా ఎండిపోయింది. ఈ ఖరీఫ్‌లో వర్షాలు ఆశించినమేర కురవలేదు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 70 శాతానికి పైగా మొక్కజొన్న పంట నేలపాలవుతోంది. రైతులు కన్నీళ్లు దిగమింగుతున్నారు. వడ్డీలకు డబ్బులు తెచ్చి పంట వేస్తే కనీసం పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో దిగాలుగా రోజులను వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో అసలు ఏం జరుగుతోందో కూడా చూడటం లేదు. ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 80 శాతానికి పైగా మొక్కజొన్న పంట పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ జిల్లాలో సాధారణ సాగువిస్తీర్ణం కంటే 18 శాతం ఎక్కువగా మొక్కజొన్న పంట వేశారు. 80 శాతానికి పైగా ఎండిపోయింది. వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూలు జిల్లాల్లోనూ మొక్కజొన్న ఎండిపోయి కనిపిస్తోంది. ఈ ప్రాంతాల్లో 4-5 అడుగుల వరకు ఏపుగా పెరగాల్సిన మొక్కజొన్న మొక్కలు కనీసం ఒకటిన్నర అడుగులు కూడా పెరగకుండా ఎండిపోయాయి. కంకులు పూతదశకు కూడా రాలేదు. వచ్చే వారం రోజుల్లో వర్షాలు కురిసినా పంట చేతికి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీమా లేదు.. రుణం లేదు.. : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొక్కజొన్న వేసిన పలువురు రైతులు ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సహకారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బీమా సౌకర్యం గురించి కూడా వారికి సమాచారం లేదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి రైతులను ప్రశ్నించగా.. ఆ విషయమే తెలియదని సమాధానం వచ్చింది. రుణాలు తీసుకున్న రైతులు కూడా తమకు బ్యాంకు అధికారులు ఏమీ చెప్పలేదని అంటున్నారు. పంటల గురించి వివరించాల్సిన వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించడం లేదు. ఇప్పటికే మొక్కజొన్న రైతుల పరిస్థితి అధ్వానంగా మారినందున.. ఇతర పంటలు వేసిన రైతులపైనైనా ..మిగతా 3లో

ఉమ్మడి జిల్లాలో మొక్కజొన్న సాగుతీరు

మొక్కజొన్న పంట వివరాలు

జిల్లా	సాధారణ విస్తీర్ణం (హెక్టార్లలో)	సాగు విస్తీర్ణం
మహబూబ్‌నగర్	37,484	44,278
నాగర్‌కర్నూలు	31,080	25,684
వనపర్తి	20,822	16,362
జోగులాంబ గద్వాల	8,402	5,568

ఆర్థికసంఘం నిధుల వ్యయంపై దృష్టి

జిల్లాకు నేడు రానున్న కేంద్ర బృందం

మూడు రోజుల్లో ఆరు పంచాయతీల తనిఖీలు



బాలానగర్ మండలంలోని నందారం గ్రామ పంచాయతీ కార్యాలయం

న్యూస్‌టుడే, పాలమూరు

గ్రామ పంచాయతీలకు కేంద్రం నేరుగా విడుదల చేసే ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఆ సంఘం కేంద్ర బృందం సభ్యులు బుధవారం జిల్లాకు రానున్నారు. జిల్లాలోని ఆరు గ్రామ పంచాయతీలను జిల్లా పంచాయతీ కార్యాలయ అధికారులు ఇందుకు ఎంపిక చేశారు. ఆ గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులు, ఖర్చు చేసిన వివరాలను కేంద్ర బృందం సభ్యులు సమగ్రంగా తనిఖీ చేయనున్నారు.

జిల్లాకు 14వ ఆర్థిక సంఘం ద్వారా 2015-16 ఏడాదికి గాను రూ. 88,20,60,000, 2016-17లో రూ. 42,48,73,400, 2017-18 ఏడాదికి గాను తొలి విడతలో రూ. 24,74,93,400లను కేంద్రం విడుదల చేసింది. వీటిని ఆయా గ్రామ పంచాయతీల్లో ఎలా ఖర్చు చేశారనే అంశాలపై విచారణ చేయనున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గాను కేంద్ర ఆర్థిక సంఘం బృందం సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఆయా గ్రామ పంచాయతీలను పరిశీలించి దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సలహాలను, సూచనలను అందించారు.

మూడు రోజులు.. : జిల్లాకు వచ్చే కేంద్రం బృంద సభ్యులు జిల్లాలో మూడు రోజులపాటు ఆరు గ్రామ పంచాయతీలను పరిశీలిస్తారు. 23, 24, 25 తేదీల్లో వారు పర్యటించనున్నారు. బాలానగర్ మండలంలోని నందారం, రాజాపూర్ మండలంలోని ఖానాపూర్, రాయపల్లి తదితర చిన్న గ్రామ పంచాయతీలతో పాటు మూడు మేజర్ గ్రామ పంచాయతీలు కావేరమ్మపేట, కోస్గి, దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీలను వారు పరిశీలిస్తారు.

పరిశీలించే అంశాలు.. : గ్రామ పంచాయతీలకు వచ్చిన ఆర్థిక సంఘం నిధులతోపాటు అనేక రకాల ఆదాయ వ్యయాలను 14వ ఆర్థిక సంఘం సభ్యులు తనిఖీ చేయనున్నారు. ఆ సంఘం నుంచి వచ్చిన నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, తలసరి ఆదాయం, గ్రామంలో వచ్చే నిధులు, ప్రత్యేక నిధులు, వృత్తిపన్ను, సీనరేజి ఛార్జీలు, బదిలీ సుంకం, సర్పంచుల గౌరవ వేతనాలు, సిబ్బంది జీతభత్యాలు, తదితర వాటికి సంబంధించిన ఆదాయ, వ్యయాలను పరిశీలిస్తారు. గ్రామానికి వచ్చే ఆదాయంతో గ్రామంలో చేపట్టిన, చేపడుతున్న పలు అంశాలను వారు పరిశీలించనున్నారు. గ్రామంలో చేపట్టే ..మిగతా 3లో

బయోమెట్రిక్.. అక్రమాలకు చెక్

6లో..

డీడీఆర్సీలో వసతులు ఎక్కడ?

7..

మేలుకుందాం.. మేలు కోరదాం



మధ్యపేజీల్లో..



మహబూబ్‌నగర్ : ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రమాణం చేస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థులు

15 లో..

వైద్య వృత్తి విలువ పెంచేందుకు ప్రయత్నించాలి

మంగళవాయిద్య కళాకారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

పెబ్బేరు, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖలో ఖాళీగా ఉన్న మంగళవాయిద్య కళాకారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పెబ్బేరు వాసవీ ఆలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాళీల భర్తీతోపాటు అందరికీ గుర్తింపుకార్డులు ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి వాయిద్య కళాకారుడికి నెలకు రూ.4వేల పింఛన్ మంజూరు చేయాలని, నాయీబ్రాహ్మణ సహకార సంఘానికి పాలక మండలిని నియమించి నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రతి కుటుంబానికి రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సంక్షేమ పథకాలన్నీ వాయిద్య కళాకారులకు వర్తింపజేయాలని అనిల్‌కుమార్ కోరారు. సమావేశంలో సంఘం నాయకులు చంద్రయ్య, నాగభూషణం, శ్రీనివాసులు, బీచుపల్లి, రమేష్, రాజు, గాలెన్న, రంగస్వామి, గోపాల్, సురేంద్ర, శ్రీకాంత్, పరమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాయిద్య కళాకారులు

ఉబికి వచ్చిన గంగమ్మ

తిమ్మాజిపేట, న్యూస్‌టుడే : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా గొరిట సమీపంలో తవ్వుతున్న కాల్వలో నీరు ఉబికి వచ్చింది. వట్టెం నుంచి కర్వెన జలాశయానికి నీళ్లు వెళ్లేందుకు కాల్వలను తవ్వుతున్నారు. గొరిట శివారు గుట్టల్లో తవ్వుతుండగా ఒక్కసారిగా నీరు ఉబికి రావడంతో పనులకు అంతరాయం ఏర్పడింది. తవ్విన కాల్వలోకి నీళ్లు ఒక్కసారిగా రావడంతో గుత్తేదారులు కాల్వకు రెండువైపులా కట్టలు వేసి నీటిని నిలిపివేశారు. సుమారుగా 600 మీటర్ల మేర నీళ్లు నిలిచి చూపరులకు కనువిందుచేస్తోంది. గుట్టల మధ్య తవ్వకాలు చేపట్టడంతో నీటి ఊటలు ఒక్కసారిగా బయటకు వచ్చాయి. విషయం తెలుసుకున్న రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తిలకించేందుకు బారులు తీరారు. నీటిని పొలాలకు తరలించుకునేందుకు చుట్టుపక్కల రైతులు అంచనాలు వేసుకుంటుండడం విశేషం. ఎక్కడి పొలాలకు నీరు తీసుకెళ్లాలన్నా కిలోమీటర్ల మేర పైపులు అమర్చుకోవాల్సిందే.



నీటితో నిండిన కాల్వ

28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

గోపాల్‌పేట, న్యూస్‌టుడే : నీళ్లు, నిర్వాసితుల కోసం ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన గోపాల్‌పేటలో విలేకర్లతో మాట్లాడారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా చేయాలన్నారు. జూరాల నీటితో ఒకటి, శ్రీశైలం నీటితో రెండో భాగాన్ని ఏర్పాటు చేసి దాన్ని కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి నల్లగొండకు నీటిని తరలించే ఆలోచనను విరమించుకోవాలని ఆయన సూచించారు. కల్వకుర్తి, భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాలను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకాల్లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి భూమిని, ఇల్లుకు ఇల్లు, ప్రతి ఇంటికీ ఉద్యోగం కల్పించాలన్నారు. ఇలాంటి అనేక డిమాండ్లతో ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నాను నిర్వహిస్తున్నామని, అన్ని ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు ధర్నాలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో సీపీఎం నాయకులు వినయ్‌కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ జట్టుకు కలెక్టర్ అభినందన



జిల్లా జట్టుతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్, డీవైఎస్‌వో సత్యవాణి, కోచ్‌లు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : జిల్లా క్రీడాకారుల్లో సామర్థ్యం, నైపుణ్యాలకు ఏ మాత్రం కొదవ లేదని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. ఈ నెల 19, 20, 21వ తేదీలలో వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ సబ్ జూనియర్స్ టోర్నమెంట్‌లో జిల్లా బాలుర జట్టు విజేతగా నిలిచినందుకు మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా జట్టు సభ్యులను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అభినందించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో క్రీడాకారులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన మాట్లాడుతూ జిల్లా జట్టు మెదక్ జట్టుపై 11-1 తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలవడం అభినందనీయం అన్నారు. జిల్లా జట్టులో అడ్డాకుల, కోయిలకొండ, మహబూబ్‌నగర్ మండలాల పరిధిలోని రాచాల, కొత్తాబాద్, ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న నిరుపేదలైన క్రీడాకారులే ఉన్నారన్నారు. సాధించాలనే తపనతోనే ఛాంపియన్లుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సత్యవాణి, సాఫ్ట్‌బాల్ జిల్లా కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, సాఫ్ట్‌బాల్ కోచ్‌లు సాదిక్‌అలీ, నాగరాజు, రాఘవేందర్, సర్దార్, తాహెర్, వివిధ సంఘాల కార్యదర్శులు రాజేశ్వర్, బాలరాజు, విలియం, రాజేశ్ పాల్గొన్నారు.

వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ఏడో వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కోశాధికారి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ఎదుట అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. సిఫార్సులను అమలు చేసి యూజీసీ వేతన సవరణను అమలు చేయాలని కోరారు. దీనికి అయ్యే ఖర్చు పూర్తిగా కేంద్రం భరించాలన్నారు. కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ఆరు శాతం నిధులు కేటాయించాలని కోరారు. సమావేశంలో ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యాదగిరి, అధ్యాపకుల సంఘం సభ్యులు డా.పద్మావతి, రవీందర్‌రావు, శివలీల, విజయ్‌కుమార్, తిరుపతయ్య, సురేష్, మహేష్, రమాదేవి, డేవిడ్, రవికుమార్, సుభాషిణి, వెంకటేశ్వర్లు, శంకర్, అనిత, శ్రీపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

గొర్రెపొటేళ్ళు అమ్మబడును, మ.నగర్ జిల్లాలో 20 కిలోల గొర్రెపొటేళ్ళు అమ్మకానికి కలవు, సరసమైన ధరకే ఆర్యోగ్యకరమైన గొర్రెపొటెళ్ళు అమ్మబడును, వెంకట్ 9573784231, 7799591100.

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 91214 16674.

Any డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉన్నవారికి మంచి అవకాశం. ఆండ్రాయిడ్ అప్లికేషన్స్‌ని జిల్లా వ్యాప్తంగా ప్రమోట్ చేయుటకు డిస్ట్రిక్ట్ వారిగా ఫ్రాంచైజిలు కావలెను. 8125806073

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

HEALTH CARE

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంప్లెక్ట్ ఎదురుగా ✆ 9676804819.

MARRIAGE SERVICES

వధువు కావలెను. కాపు డైవర్సి వ॥ 50, P.Job, 20,000 PM BA, 5.6 H, ఆస్తి కలిగిన 2nd any Job వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర: 9440122661.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Salimuddin R/o 6-31, Masjeed Mamdipally, Kothur (M), MBNR Dist. TS. Changed my Name as MD.Saleemoddin S/o Badruddin

MISSING

కనబడుట లేదు



టి.నాగేంద్రంగౌడ్

16-8-2017 సాయంత్రం గం॥ 4.30 ని॥లకు మతిస్థిమితంలేని ఈ ఫోటోలోని వ్యక్తి వయస్సు 45 సం॥లు ఇంటి నుంచి తప్పిపోయినాడు. దయచేసి ఎవరికైనా ఆచూకీ తెలిసినయెడల ఈ క్రింది Cell No: 9885576197, 7794070534, 9640639143 తెలియజేయగలరు.

REAL ESTATE

LAND FOR SALE

3.22 Acres of totally fenced land in Mahabubnagar to Hyderabad Highway (NH167), which is 400mtrs away from main Road at Appannapally/MBNR town. ✆9848623513.

44.37 Acres of Nala converted land in Makthal to Raichur Highway, Which is 10KM's away from Makthal town. ✆9848623513.

PLOT FOR SALE

గద్వాల జిల్లా శాంతినగర్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర (నడిబొడ్డున) రాయ్‌చూర్ మేన్ రోడ్ ఫేసింగ్ షాపింగ్ కాంప్లెక్స్‌కు అనువైన 20 సెంట్ల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: సెల్: 99480 32050, 82475 08392.

మహ్మదాబాద్ స్టేజి మేన్ రోడ్ కోస్గి రోడ్, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రక్కన 200 చ॥ గజాల E/F ప్లాటు అమ్మబడును. సెల్: 9441189691, 7389936898.

JOBS

10th, Inter Degree ఫా/ఫే ఖాళీగా ఉన్న 39మంది స్త్రీ పురుషులు మా సంస్థ నందు జాబ్ చేయుటకు కావలెను, జీతం 9600+ 4000 కమీషన్ ఫ్రీరూమ్ హిమాలయ రెస్టారెంట్ దగ్గర పద్మావతి కాలనీ. మ.నగర్ 9963280512.

స్పాట్ జాయినింగ్, డైరెక్ట్ జాబ్, Hydలో MNC కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె॥ గార్డ్స్ కా॥, జీ: 10-20 వేలు, ఫ్రీరూం, మీల్స్, ESI, PF. ✆ 7995921759, 9000029342.

HYDలో గల ప్రముఖ Ltd కంపెనీలకు హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్, B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్ అర్జెంట్‌గా కావలెను. జీ: 10వేలు - 16వేలు, (రూం+ మీల్స్ సౌకర్యం) ✆ 7097042383/ 7330318573

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

ప్రముఖ స్కూల్స్‌లో కొత్తకోట, ఆత్మకూర్, ఎర్రవల్లి, గద్వాల్‌లో, వంటమాష్టార్లు, లేడివార్డెన్లు(డిగ్రీ) సెక్యూరిటి గార్డు SSC పాసైన వాళ్ళు కావలెను. ✆ 7093048860, 9963071093.

Srinidhi mutually Aided co-operative thrift & credit Society Ltd. సంస్థ నందు Marketing Advisorలుగా మీసొంత గ్రామ & మండలాలలో పనిచేయుటకు అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను. అర్హత: SSC, ఇంటర్, డిగ్రీ Pass or Fail. సంప్ర: MBNR బ్రాంచ్: 7032893153, NRPT బ్రాంచ్: 9100786826.

Wanted Saly Boys/Girls minimum Expireance required 4to 5yrs work in pharmacy. Beside TDP office Padmavati colony, MBNR. ✆ 8096663096, 9700030263.

వాచ్‌మెన్ & కారు డ్రైవర్ ఆఫీసులో పనిచేయుటకు కావలెను. మంచి జీతం+ ఉచిత భోజన వసతి. హైదరాబాద్ Ph No: 9849145533

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

నేహాషైన్ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు లేడి రిప్షనిస్టు, జనరల్ వార్డు సిస్టర్స్, OT సిస్టర్స్, ఫార్మసిస్టు వెంటనే కావలెను. మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్. సంప్ర: 9100628976.

కనకదుర్గ చిట్ ఫండ్స్, తెలంగాణా చౌరస్తా, మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు చిట్‌ఫండ్స్ రంగంలో అనుభవం గల వారు కావలెను. సంప్ర:7995571839.

FACULTY / TEACHERS

Wanted teachers to teach English, Maths, Social for Classes 1st to 7th Universal Central School, E/M Mettugadda, Mahabubnagar Dist. 9848228013.

HOSPITALITY

Wanted Duty Medical Officer (BAMS/BHMS/MBBS) for Hospital in Mahabubnagar. Cont. 9642503898, 8247871411

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నీళ్ల కోసం ఉద్యమిద్దాం

28న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధర్నాలు

నారాయణపేట పట్టణం,న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతులు ఒకే గొంతుకతో పోరాడి కృష్ణా నీటిని పొందటానికి ఉద్యమిద్దామని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనరు ఎం.రాఘవాచారి పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేటలో ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో రాఘవాచారి మాట్లాడుతూ.. లక్షల మంది ప్రజలు వలస వెళుతున్నారని, వలస గ్రామాల్లో వలస మరణాలు లేని గ్రామం ఒక్కటి కూడా లేదన్నారు. జీవో 69ను అమలు పరచక రైతాంగానికి తీరని నష్టం జరిగిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని డిమాండ్ చేశారు. మొదటి ఫేజ్‌లో జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి పేట డివిజన్‌కు నీరందించాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపడితే ఒక ఎమ్మెల్యే ఆత్మహత్య చేసుకుంటా అంటే డిజైన్ మార్చి రైతులకు నష్టం చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజలను మోసం చేసి ఇక్కడి నీళ్లను కిందకు తీసుకెళ్తున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగినట్లు తెలంగాణ రాష్ట్రంలో పాలమూరుకు అన్యాయం జరుగుతోందని రాష్ట్రంలో చర్చించుకుంటున్నారన్నారు. ఈ నెల 28న ఉమ్మడి జిల్లాలో ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సరాఫ్ కృష్ణా మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి కన్వీనరు డా. మనోహర్‌గౌడ్, కృష్ణ భగవాన్, వివిధ పార్టీల నాయకులు కాశీనాథ్, రాము, గోపాల్, గోపాల్‌యాదవ్, పేట-కొడంగల్ జలసాధన సమితి సభ్యులతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక కన్వీనరు రాఘవాచారి

పాలనలో పారదర్శకతకే ఈ- కార్యాలయం



ఈ- కార్యాలయంపై శిక్షణ ఇస్తున్న ఎన్‌ఐసీ డీఐవో మూర్తి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలనే సంకల్పంతో పాటు డిజిటల్ ఇండియాలో భాగంగా రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన ఈ-కార్యాలయంపై ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులందరికీ సమగ్ర అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి అని జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం (ఎన్‌ఐసీ) డీఐవో ఎం.సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసీ (నేషనల్ ఇన్‌ఫర్‌మెటిక్ సెంటర్)లో ఏడీఐవో బండి రవితో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఈ-కార్యాలయం నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఈ-కార్యాలయం, వినియోగించే విధానాలపై అవగాహన కల్పించారు. కాగిత రహిత పాలనతో ఏ దస్త్రం ఎక్కడ ఉంది.. ఎవరి వద్ద ఎన్ని రోజులు ఉందనే విషయం ఇట్టే తెలిసిపోతుందన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి, సెక్టోరియల్ అధికారులు జి.హేమచంద్రుడు, డి.చంద్రశేఖర్, ఎఫ్ఏవో శశిధర్‌రెడ్డి, ఏడీ శంకర్, సూపరింటెండెంట్ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్ఏలు ఎం.గోపాలకృష్ణ, కె.రాజశేఖర్, జూనియర్ సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, టైపిస్టులు, ఎన్‌ఐసీ సహాయ సాంకేతిక అధికారులు కిశోర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమాలను అరికట్టేందుకే కొత్త విధానం

జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్



మిడ్జిల్ కస్తూర్బాలో సీసీ కెమెరాల పనితీరు పరిశీలిస్తున్న కలెక్టర్

మిడ్జిల్, న్యూస్‌టుడే : ఇసుక అక్రమాలను అరికట్టి తక్కువ ధరలకే ప్రజలకు అందించేందుకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టామని కలెక్టర్ రొనాల్డ్ రోస్ అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని దుందుభి వాగు వద్ద 'పాలమూరు ఇసుక' పేరుతో నూతనంగా చేపట్టిన క్వారీలో ఇసుక రవాణాను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కి.మీ.కు రూ. 70 ఇవ్వాలని ట్రాక్టరు యజమానులు కోరగా భారం అనుకునేవారు మానుకోవాలని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో ట్రాక్టర్లు తీసుకున్న వారితో పనులు చేపడతామని కలెక్టర్ చెప్పారు.

విద్యాసంస్థల్లో తనిఖీలు : మిడ్జిల్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. తక్కువ మొత్తంలో విద్యార్థులు హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమన్నారు. రోజుల తరబడి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల వివరాలను లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని హెచ్ఎం అరుణాదేవిని ఆదేశించారు. నెలల తరబడి రాకపోతే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల పనితీరుపై వైస్ ఎంపీపీ సుదర్శన్, స్థానిక నాయకులు, విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఇటీవల తరగతి గదిలో నిద్రించిన ఉపాధ్యాయుడు రాములును సస్పెండ్ చేశారని, గణిత ఉపాధ్యాయుడిని కేటాయించాలని వినతిపత్రం ఇవ్వగా రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవటంపై మండిపడ్డారు. విద్యాలయంలో విద్యార్థుల ఉపస్థితి, వసతులు, బోజన నాణ్యత, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతి, సర్పంచి అనురాధ, తహశీల్దార్ పాండునాయక్, ఎంపీడీవో కుమారస్వామి, ఏపీడీ జకియా సుల్తానా, ఎంపీటీసీ సభ్యులు శివప్రసాద్, ఎంఈవో పద్మ, ఏపీవో అలివేలు, వైస్ ఎంపీపీ సుదర్శన్, సర్పంచి వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న పింఛన్ విద్రోహ దినం పాటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విద్రోహ దినానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎన్.కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కార్యదర్శి ఆదిత్య, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు నారాయణమ్మ, నాయకులు ఆశప్ప, ఉమాదేవి, సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబరు 1న నల్లబ్యాడ్జీలు ధరించడంతో పాటు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.

పైరు ఎండి.. కంటతడి

(మొదటిపేజీ తరవాయి) ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంది. వ్యవసాయశాఖ అధికారులు కూడా వర్షాల కోసం ఎదురుచూడకుండా రైతులకు ప్రత్యామ్నాయాల గురించి క్షేత్ర స్థాయిలో వివరించాలి. రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేరేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే రైతన్న మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుంది.



రూ.3కు వడ్డీ రుణం తెచ్చాను : మొక్కజొన్న అయిదు ఎకరాల్లో వేశా. ఎకరానికి రూ.12 వేలు ఖర్చు అయ్యింది. జూన్ మొదటివారంలో మొక్కజొన్న వేశా. ప్రస్తుతం పంటంతా ఎండిపోయింది. కనీసం రెండు అడుగుల మేర కూడా ఎదగలేదు. కౌలుకు భూమి తీసుకొని పంట వేశాను. కౌలుభూమికి పంట రుణాలు ఇవ్వలేదు. బీమా గురించి ఎవ్వరూ చెప్పలేదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అంటే తెలియదు. *- చెన్నయ్య, గంగాపూర్*



అల్వాన్‌పల్లి వద్ద వర్షాల్లేక ఎండుతున్న మక్కపంట

ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు : ఈ ఖరీఫ్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు రాకపోవడంతో మొక్కజొన్న పంట పరిస్థితి అధ్వానంగా మారింది. చాలాచోట్ల పంట ఎండిపోయింది. రుణాలు తీసుకునే సమయంలోనే బీమాను రైతులు చెల్లిస్తున్నారు. కొందరు ఒక పంట పేరు చెప్పి మరో పంటకు రుణాలు తీసుకొంటున్నట్లు సమాచారం ఉంది. ఇలా చేస్తే పంట నష్టపోయినా రుణం రాదు. బ్యాంకర్లు, బీమా కంపెనీల నుంచి బీమాకు సంబంధించిన వివరాలు మా శాఖకు అందించలేదు. ఈ నెలాఖరులో రైతుల పంట వివరాలు, రుణాలు, బీమా వంటి సమాచారం వస్తుంది.

- సుచరిత, జిల్లా వ్యవసాయశాఖ అధికారి,

అనారోగ్య సమస్యలకు ఎంఆర్ టీకాతో చెక్ : డీఎంహెచ్‌వో

వీరన్నపేట, న్యూస్‌టుడే : మీజిల్స్ రుబెల్లా టీకా వేయిస్తే చిన్నారులకు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశముండదని డీఎంహెచ్‌వో డా.హరిశ్చంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని మదీన మోడల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ టీకా వేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.హరిశ్చంద్రారెడ్డి పాల్గొన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధిని రాకుండా చేసేందుకు అనేక ప్రయోగల తరవాత కొత్త టీకాను తీసుకు వచ్చారన్నారు. జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.రజని, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నటరాజ్, కౌన్సిలర్ హది, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు గిరిప్రసాద్‌రెడ్డి, డా.అయ్యన్న, రమణయ్య, నాగేశ్వర్‌రావు, విజయ్‌కుమార్‌రెడ్డి, మాస్‌మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసంఘం నిధుల వ్యయంపై దృష్టి

(మొదటిపేజీ తరవాయి) నీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్తు, రహదారులు, మురుగు కాలువలు, ఇతర భవనాల నిర్మాణాలు, ఈ- పంచాయతీలు, శ్మశాన వాటికలు, దోబిఘాట్లు, తదితర వాటిపై పరిశీలన చేయనున్నారు.

దస్త్రాల నిశిత తనిఖీ : గ్రామ పంచాయతీకి సంబంధించిన వచ్చిన ప్రతి పైసా.. ఖర్చు చేసిన వివరాలను తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేయాలి. అంతేకాకుండా వాటికి సంబంధించిన పూర్తి బిల్లులను సేకరించి ఎప్పటికప్పుడు వాటిని పని చేసిన వివరాల దస్త్రంతో జత చేయాలి. మూడేళ్ల నుంచి ఆయా గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సిద్ధంగా ఉంచాలి. కేంద్ర ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన ప్రతి అంశంపై వారడిగే సందేహాలను నివృత్తి చేయాలి.

డీపీవో సుడిగాలి పర్యటన : కేంద్ర ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయా గ్రామ పంచాయతీలలో పరిశీలించడానికి వస్తున్న సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల దస్త్రాలను అందుబాటులో ఉంచే విధంగా డీపీవో వెంకటేశ్వర్లు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే మంగళవారం పలు గ్రామ పంచాయతీలను సందర్శించారు. అక్కడ పని చేస్తున్న పంచాయతీ సిబ్బందికి సర్పంచులకు, వార్డు సభ్యులకు, సలహాలను, సూచనలను అందించారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడుతూ జిల్లాకు వచ్చే 14వ ఆర్థిక సంఘం సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లాలో మూడు రోజులపాటు ఎంపిక చేసిన పంచాయతీల్లో ఏ గ్రామ పంచాయతీనైనా సందర్శించే అవకాశం ఉందన్నారు.



రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీలో సిబ్బందికి సూచనలు చేస్తున్న డీపీవో

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	87–00
రిటైల్	101–00	102–00
డ్రెస్డ్	141–00	148–00
స్కిన్‌లెస్	167–00	173–00

నారాయణపేట


ఎస్‌జీఎఫ్ క్రీడలపై సమావేశం

కోయిలకొండ, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌పై వ్యాయామ ఉపాధ్యాయులకు బుధవారం సమావేశం నిర్వహించనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ హెప్సిబా తెలిపారు. సమావేశానికి మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్ క్రీడలపై సమీక్షించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సూరారం(కోయిలకొండ), న్యూస్‌టుడే : మండలంలోని సూరారం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రేణుక రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు మొగులాల్ తెలిపారు. హైదారాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన 51వ రాష్ట్రస్థాయి ఖోఖో సెలక్షన్‌లో అత్యుత్తమ క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు వ్యామామ ఉపాధ్యాయడు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు విద్యార్థిని అభినందించారు.


చిత్ర కదంబం



నీళ్లు అందక నెర్రెలు వారిన వరిపంట



వాడుముఖం పట్టిన జొన్న



ఎండుతున్న కంది పంట



ఎండిన ఆముదం పంటను చూపుతున్న రైతు

కమ్ముకున్న కరవు ఛాయలు

ఎండుతున్న పంటలు

నియోజకవర్గంలో కరవు ఛాయలు అలుముకున్నాయి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని అప్పుల ఊబిలోంచి బయటపడతామని భావించిన అన్నదాతలను వర్షాభావం వెంటాడుతోంది. సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే కన్నీటిపర్యంతమవుతున్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో కలిపి కంది 36 వేల ఎకరాలు, జొన్న 10670, పత్తి 10776, ఆముదం 8685, పెసర 4235, మినప 5805, వరి 3230 ఎకరాల్లో పంటలను సాగుచేశారు. పంటలన్నీ ఎండుముఖం పట్టడంతో రూ. లక్షల్లో పెట్టిన పెట్టుబడులు రాక నష్టాల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొంది. పంట రుణాలను మాఫీ చేసి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కోయిలకొండ

పెంచిన డిగ్రీ ఫీజును ప్రభుత్వమే చెల్లించాలి : పీడీఎస్‌యూ



కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : డిగ్రీ విద్యార్థులకు పెంచిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులతో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉప కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ విద్యార్థులకు ప్రస్తుత ఫీజులతో పాటు అదనంగా సైన్స్ విద్యార్థులకు రూ. 7500, ఆర్ట్స్ విద్యార్థులు రూ.5500 పెంచి రుసుంను విద్యార్థులు చెల్లించాలని జీ.వోను విడుదల చేసిందన్నారు. కేజీ నుంచి పీజి వరకు ఉచిత విద్యా అంటూ ఫీజలను పేంచడం విద్యార్థులను మోసం చేయడమే అన్నారు. ఈ సందర్భంగా ఉప కలెక్టరు కార్యాలయ ఏవో రాణిదేవికి వినతి పత్రం అందించారు. అంతకు ముందు విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, సహాయ కార్యదర్శి సాయికుమార్, జిల్లా కోశాధికారి అంజి, గణేష్, రామ్‌రెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వానరానికి సంప్రదాయంగా అంత్యక్రియలు



వానరం మృతదేహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న యువకులు

నారాయణపేట పట్టణం,న్యూస్‌టుడే : స్థానిక డీఎస్పీ కార్యాలయం ఎదుట ఉన్న పెట్రోల్‌పంపు ఆవరణలో ఉన్న విద్యుత్తు నియంత్రిక వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వానరం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం పట్టణంలో పెట్రోల్ పంపు వద్ద వానరం విద్యుదాఘతంతో మృతి చెందిన సంఘటనను తెలుసుకున్న పట్టణ భజరంగదళ్ సభ్యులు హిందూ సంప్రదాయంగా అంత్యక్రియలను నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి అంత్యక్రియలను నిర్వహించారు. కార్యక్రమంలో మహేష్, రఘు, లక్ష్మణ్, వీరేష్, మోహన్, రవి పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని నారాయణపేట నియోజకవర్గ భాజపా బాధ్యులు రాజు కోరారు. మంగళవారం ధన్వాడలోని భాజపా జిల్లా కార్యదర్శి ఉమేష్‌కుమార్ ఇంటి ఆవరణలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని దీనికిగాను ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై గళం ఎత్తాలన్నారు. ధన్వాడ మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై త్వరలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని దీనికి అవసరమగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయభాను, కార్యదర్శి ఉమేష్‌కుమార్, ప్రశిక్షణ కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్, మండలాధ్యక్షులు మాకం సురేందర్, ఎంపీటీసీ మల్లయ్య, ఎర్రప్ప, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామ కమిటీలను పూర్తి చేయాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : జిల్లాలోని విశ్వ బ్రాహ్మణులు సాధ్యమైనంత తొందరగా గ్రామ కమిటీల ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ వడ్ల శేఖర్‌చారి కోరారు. మంగళవారం ధన్వాడ వచ్చిన ఆయన స్థానిక కాళికాదేవి ఆవరణలో జరిగిన మండల స్థాయి విశ్వబ్రాహ్మణుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు రూ.200 కోట్లను రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించారన్నారు. గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి కావాలని వీటి ద్వారా ఎంపికలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మండల సంఘం నాయకులు శేఖర్‌చారిని సత్కరించారు. ఇందులో మోనాచారి, వాసు, లక్ష్మినారాయణచారి, శాంతికుమార్, సత్తయ్య, నర్సింలు, బ్రహ్మయ్య, చిన్నయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శేఖర్‌చారి

సదరం ఉపకరణాల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే : డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అలీం-కో సహకారంతో నారాయణపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో బుధవారం దివ్యాంగులకు సదరం ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ పార్థసారథి తెలిపారు. శిబిరానికి వచ్చే దివ్యాంగులకు(ట్రైసైకిల్, వీల్ చైర్, చంక కర్రలు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, అంధుల కర్రలు, వాకర్స్) అందజేయడం జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చే దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్ కార్డు, ఆదాయం ధ్రువీకరణ ప్రతులతోపాటు మూడు ఫోటోలు తీసుకురావాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

కాలువ ఆక్రమణను నిలిపివేయాలని వినతి



ఉప కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న పళ్లా శివారు ప్రాంత రైతులు

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట పట్టణ సమీపంలోని పళ్లా శివారులోని చెక్‌డ్యాం చివరి ప్రాంత కాలువలు ఆక్రమణకు గురవుతున్నాయని పళ్లా శివారు ప్రాంత పొలాల యజమానులు మంగళవారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో అధికారిణికి ఫిర్యాదు చేశారు. పేట పళ్లా శివారులోని కొండారెడ్డి పల్లి చెరువు కాలువల ద్వారా చెక్‌డ్యాం నుంచి పంట పొలాలకు నీరు పారేదని, కాని పదేళ్లుగా సమృద్ధిగా వానలు కురవక శివారు ప్రాంత రైతులు పొలాలు విక్రయించి వెళ్లిపోయారు. కాగా పొలాన్ని కొనుగోలు చేసిన యజమానులు పొలంలో ప్లాట్లు చేసేందుకు కాలువ పూడ్చి వేశారని, దీనివల్ల చివర్లో ఉన్న పంట పొలాలకు కాలువ నీరు పారడం లేదన్నారు. పొలం కొనుగోలు చేసిన యజమానులు కాలువలను యథావిధిగా ఉంచినట్లయితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. అనంతరం కాలువ ఆక్రమణను నిలిపివేయాలంటూ ఉప కలెక్టర్ కార్యాలయ అధికారిని రాణిదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకోబ,భాజపా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆశప్ప, తెదేపా నగరశాఖ అధ్యక్షుడు గోపాల్, బలరామ రైతుసంఘం నాయకులు కుంటిమారి వెంకటయ్య, బీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

నారాయణపేట, న్యూస్‌టుడే : ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని, అందుకు అధికార యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని నారాయణపేట ఉప కలెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. 25న వినాయక చవితి సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో ముందుగా పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. స్థానిక డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు చంద్రశేఖర్‌రెడ్డి, సోమనాథం, శ్రీనివాస్ దామరగిద్ద తహశీల్దార్ బాలాజీ సఫారే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప కలెక్టర్ వినాయక చవితి, నిమజ్జన సమయాల్లో పోలీసుశాఖ బందోబస్తు గురించి ప్రధానంగా చర్చించారు. మక్తల్, మరికల్‌లో నిమజ్జనం జరిగే రోజులకు పేటలో జరిగే నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీకి సూచించారు. పేటలో జరిగే వినాయక నిమజ్జన ఉత్సవాలకు భారీగా బందోబస్తును పురమాయించాలని, బందోబస్తుకు వచ్చే పోలీసు సిబ్బందికి అన్ని వసతులతో ఏర్పాట్లు చేయాలని చెప్పారు.



పేటలో పోలీసు అధికారులతో సమావేశమైన ఉపకలెక్టర్ కృష్ణఆదిత్య, చిత్రంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

నారాయణపేట టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446143; వాటర్ సప్లై: 282430; గ్యాస్ ఏజెన్సీ : 282462; ఎమ్మార్వో ఆఫీస్ : 282534; పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272333; మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091; అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349

ఫైర్ స్టేషన్ : 101; విద్యుత్ ఎంక్వయిరీ : 282548; ప్రభుత్వాసుపత్రి : 282354; అంబులెన్స్ నెం: 108, 283664; ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331; పోలీస్ కంట్రోల్ రూం: 100; ఎంపీడీఓ ఆఫీస్ నెం: 282531

నారాయణపేట

శాంతికి విఘాతం కలిగిస్తే చర్యలు

మరికల్, న్యూస్‌టుడే : ఉత్సవాలు, ఊరేగింపులు వేడుకల్లో శాంతికి భంగం కలిగించే డీజేల వాడకం నిషేధించడం జరిగిందని ఎస్సై జములప్ప పేర్కొన్నారు. మంగళవారం మరికల్‌లోని ఠాణాలో అన్ని వర్గాల ప్రజలను పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు. తప్పుడు సమాచారం నమ్మి ఎవరైనా ప్రజా శాంతికి భంగం కల్గిస్తే చర్యలు తప్పవన్నారు.

ఊపందుకున్న వాటర్‌షెడ్ పనులు



కొనసాగుతున్న పనులు

న్యూస్‌టుడే, ధన్వాడ

వాటర్‌షెడ్ పనులు ఊపందుకున్నాయి. తొలి విడత (2010) కింద నియోజకవర్గంలో మూడు వాటర్‌షెడ్‌లు ఉన్నాయి. అవి ధన్వాడ మండలంలోని కిష్టాపూర్, దామరగిద్ద మండలంలోని కానుకుర్తి, కోయిలకొండ మండలంలోని పార్పల్లి వాటర్‌షెడ్లు. వీటి పనుల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. అందువల్ల వీటిలో మిగిలి ఉన్న నిధులను ఈ నెల చివరిలోగా ఖర్చు చేయాలి. లేదంటే వెనక్కి వెళ్తాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నియోజకవర్గంపైనే దృష్టి సారించారు.

మూడు వాటర్‌షెడ్లలో రూ. 2,75,81,000 నిధులను ఖర్చు పెట్టాల్సి ఉంది. వీటిలో అత్యధికంగా ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ వాటర్‌షెడ్‌లోనే వెచ్చించాలి. ఇక్కడ మొత్తం రూ. 1.21.52,000 మిగిలి ఉన్నాయి. వీటిలో ఎన్ఆర్ఎం కింద(నీటి నిల్వకు చెందిన పనులు) రూ.62.24 లక్షలు ఖర్చు చేయాల్సి ఉండగా పీఎస్ఐ ద్వారా(రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం, ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం, పండ్ల తోటలకు ఖర్చు పెట్టడం) రూ. 59.28 లక్షలు వెచ్చించాలి. కానుకుర్తి వాటర్‌షెడ్‌లో రూ. 81.44 లక్షలు మిగిలాయి. ఎన్ఆర్ఎం ద్వారా రూ.25.13 లక్షలు వెచ్చించాల్సి ఉండగా పీఎస్ఐ కింద రూ.56.31 లక్షలు ఖర్చు చేయాలి. పార్పల్లి వాటర్‌షెడ్‌లో రూ. 72.85 లక్షలు ఉన్నాయి. ఇక్కడ నీటి నిల్వ పనుల కోసం కేవలం రూ.13.58 లక్షలు మాత్రమే మిగిలి ఉన్నాయి. పీఎస్ఐ కిందనే అత్యధికంగా రూ. 59.27 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంది.

కమిటీ సమావేశాలు..: గడువు ముగింపునకు రోజులు సమీపిస్తుండటంతో పనులు ఊపందుకున్నాయి. జిల్లా అధికారులు ప్రత్యేకంగా కమిటీల సమావేశాలను ఏర్పాటు చేసి నిధుల వ్యయంపై చర్చించారు. దీనికి గాను ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించారు. కొన్ని చోట్ల మంజూరైన పనులు ఉన్నాయి. కాని ప్రస్తుతం పొలాల్లో పంటల సాగు చేశారు. దీని వల్ల అక్కడికి వెళ్లి పనుల నిర్వహణ సాధ్యం కావడంలేదు. దీంతో అధికారులు ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించారు.

నెలాఖరుతో ముగియనున్న గడువు

ఖర్చుచేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం

పారదర్శకంగా పనులు : పనుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావివ్వం. నీటి నిల్వ పనులు సంబంధిత భూమికి చెందిన పట్టాదారుడే చేస్తారు. చేసిన పనికి అనుగుణంగానే బిల్లు చెల్లిస్తాం. నాణ్యత లేకుంటే బిల్లులే ఇవ్వం. నిధులు ఖర్చు పెట్టే విషయంలో ఎక్కడా రాజీపడబోం

- పురేందర్, జూనియర్ ఇంజినీర్, వాటర్‌షెడ్ ప్రాజెక్టు, మహబూబ్‌నగర్



నీటి కోసం కొళాయి వద్ద పాట్లు

తాగునీటికి తప్పని అవస్థ

మల్కపూర్(కోయిలకొండ), న్యూస్‌టుడే : మండలంలోని మల్కపూర్‌లో ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. వర్షాభావంతో గ్రామంలోని బోర్లు అడుగంటి పోయాయి. దీంతో నీటిఎద్దడి తీవ్రంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో ట్యాంకర్ల ద్వారా సరఫరాను నిలిపివేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని బోరు నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నామన్నారు.

పైపులైన్ పనులు పునరుద్ధరించాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : స్థానిక బీసీ కాలనీలో ధ్వంసం చేసిన పాత పైపులైన్ పనులను పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ధ్వంసం చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తే వెంటనే పునరుద్ధరిస్తామని చెప్పారు. కాని వారం రోజులు అవుతున్న పట్టించుకోవడం లేదు. దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. పరిశీలించి గుత్తేదారుతో వెంటనే పనులు చేయిస్తామని ఈవోపీఆర్డీ కాళప్ప తెలిపారు.

విద్యుత్తు ఉప కేంద్రం మంజూరు

పూసల్‌పహాడ్(మరికల్) : మండలంలోని పూసల్‌పహాడ్ గ్రామానికి 33/11 కేవి విద్యుత్తు ఉపకేంద్రం మంజూరైందని మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.1.66 కోట్లు ఉప కేంద్రం మంజూరు అయిందని చెప్పారు. దీని కింద పూసల్‌పహాడ్, రాకొండ, పెద్దరాజమూర్, సంజీవకొండ గ్రామాలకు ఉపయోగం చేకూరనుందని వివరించారు. సమావేశంలో ధన్వాడ ఎంపీపీ శశికళ, సర్పంచి గౌని లలితమ్మ, తెరాస నేతలు ఉన్నారు.

టీకాతో వ్యాధులకు అడ్డుకట్ట

దామరగిద్ద, న్యూస్‌టుడే : రుబెల్లా టీకాలతో వ్యాధులకు అడ్డుకట్ట పడుతుందని ఆర్ఐ కుమారస్వామి, హెచ్ఎం ప్రశాంత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గడిమున్‌కన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. పదిహేను ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేసి పిల్లలను వ్యాధుల నుంచి రక్షించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, మాణిక్, ఎఎన్ఎంలు రాణి, ఇంద్ర, ఆశా కార్యకర్తలు సావిత్రమ్మ, విజయలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భైరంకొండ(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : 9 నెలల నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలందరికీ రుబెల్లా టీకా వేయించాలని ఏఎన్ఎం శైలజ, సర్పంచి రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని భైరంకొండ, కొల్లంపల్లి, శ్యాసన్‌పల్లి, కొత్తపల్లితండా తదితర గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ గోవిందరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గడిమున్‌కన్‌పల్లిలో టీకా వేస్తున్న సిబ్బంది

నేడు డయల్ యువర్ డీఎం

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : నారాయణపేట ఆర్టీసీ డిపో పరిధిలోని పరిసర గ్రామాల ప్రయాణికుల సమస్యలపై బుధవారం 'డయల్ యువర్ డీఎం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు బక్షినాయక్ తెలిపారు. కార్యక్రమం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఫిర్యాదులు, సలహాలు, సూచనలకు 99592 26293కు ఫోన్‌లో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

నత్తనడకన దామరగిద్ద-పేట రోడ్డు పనులు

దామరగిద్ద, న్యూస్‌టుడే : రూ.13.5 కోట్లతో చేపట్టిన దామరగిద్ద-పేట రెండు వరుసల రహదారి నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. దామరగిద్ద-పేట రహదారి మెట్టుగడ్డ ఎత్తుగా ఉంది. దీని తవ్వకం జరిపారు. 6 నుంచి 7 ఫీట్లు లోతుగా ఉంది. ఒక పక్క గడ్డ తవ్వకంతో రోడ్డు ఇరుకుగా మారింది. గడ్డ కట్టింగ్ లోతుగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. పనులు నత్తనడకన కాకుండా వేగం పెంచి త్వరగా పూర్తి చేస్తేనే ప్రయాణికులకు వాహన చోదకులకు ఇబ్బందులు తీరుతాయి. ఇలాగే నత్తనడక పనులు జరిగితే ఇంకా 6 నెలలైన రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యే పరిస్థితికానరావడం లేదు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా అవసరమగు యంత్రాల సంఖ్య పెంచి పూర్తి చేయాలని, లేకపోతే ఎద్దైనా ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి వస్తోందని ప్రయాణికులు, వాహన చోదకులు హెచ్చరిస్తున్నారు.



దామరగిద్ద-పేట రహదారి నిర్మాణ పనులు ఇలా..

బ్యాంకు సిబ్బంది సమ్మె విజయవంతం

ధన్వాడ, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారం కోసం బ్యాంకు సిబ్బంది చేపట్టిన ఒక రోజు సమ్మె విజయవంతం అయింది. మంగళవారం స్థానిక ఆంధ్రాబ్యాంకు తెరచుకోలేదు. సమ్మె విషయం తెలియని పలువురు వినియోగదారులు బ్యాంకు వద్దకు వచ్చి ఎదురు చూడటం కనిపించింది.

ఘనంగా మద్దిలేశ్వరి జాతర

నారాయణపేట పట్టణం,న్యూస్‌టుడే : స్థానిక మద్దిలేశ్వరి మాత జాతర ఉత్సవాలను పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ ఆలయం నుంచి మద్దిలేశ్వరి మాత ఉత్సవ మూర్తితో భక్తులు పట్టణ పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ జాతరోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు మల్లికార్జున్, కెంచి వెంకట్రాములు, కర్లి నర్సిములు, రాములు, శ్రీనివాసులు, తిలక్‌బాబు, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

ధన్వాడ : ధన్వాడలో మంగళవారం సాయంత్రం మద్దెలమ్మ జాతరను పద్మశాలీలు ఘనంగా జరుపుకున్నారు. కుల పెద్ద ఇంటి నుంచి ప్రారంభించిన బోనాల ఊరేగింపును ఆలయం వరకు కొనసాగించారు. ఇక్కడ పూజారులు శివాజీ, చందూ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇందులో పాల్గొన్న జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కెంచె ఉదయభాను మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితిని తొలగించేందుకు వర్షాలు కురిపించాల్సిందిగా అమ్మవారిని వేడుకున్నారు. బాలయ్య, రాములు, రఘువీర్, పోలప్ప, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



అలంకరణలో పార్వతీ పరమేశ్వర విగ్రహాలు

ముగిసిన రథోత్సవం

దామరగిద్ద : క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వరాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు క్యాతన్‌పల్లి మాజీ సర్పంచి నారాయణ, ఆలయ పూజారులు శంకరయ్య, శరణయ్య, శివకుమార్ స్వాముల ఆధ్వర్యంలో రథోత్సవం కార్యక్రమం కొనసాగింది. అంతకు ముందు పార్వతీ పరమేశ్వర కల్యాణం వైభవంగా నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం

మరికల్ : మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం అగ్నిగుండం కార్యక్రమాన్ని వీరశైవులు నిర్వహించారు. ముందుగా పల్లకిసేవ, పార్వతి పరమేశ్వరుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కందెన్‌పల్లి(దామరగిద్ద) : మండలంలోని కందెన్‌పల్లి, పిడ్డెంపల్లి గ్రామాల విద్యార్థులు బస్సు సౌకర్యం కల్పించి కాలినడక ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు. దామరగిద్ద, నారాయణపేట పాఠశాల, కళాశాలలకు వెళ్లేందుకు పక్క గ్రామాల స్టేజీల వద్దకు ప్రతి రోజు మూడు కిలోమీటర్ల దూరం కాలినడకతో రావాల్సి వస్తోందని వెంటనే బస్సు సౌకర్యం కల్పించి ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఏడాదిన్నర కిందట అప్పటి డీఎం పిడ్డెంపల్లి గ్రామానికి నారాయణపేట నుంచి దామరగిద్ద, లింగారెడ్డిపల్లి మీదుగా ఉదయం , సాయంత్రం బస్సు వేసేందుకు రూట్ సర్వే చేశారు. నెల రోజుల్లో బస్సు నడిపిస్తామని హామీ ఇచ్చి అంతలోనే బదిలీ అయ్యారు. నాటి నుంచి నేటి వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

కేజీబీవీ విద్యార్థులకు బంగారు పతకాలు



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

నారాయణపేట పట్టణం,న్యూస్‌టుడే : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు జాతీయ కరాటే కుంగ్‌ఫూ పోటీల్లో బంగారు, వెండి పతకాలు అందుకున్నారు. జడ్చర్లలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పోటీల్లో పేట కేజీబీవీ విద్యార్థులు పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. పూజ, మౌనిక మొదటి బహుమతి, స్వరూప రెండో బహుమతి, జయ తృతీయ బహుమతులను అందుకున్న విద్యార్థులను కేజీబీవీ ఎస్‌వో స్వేతజా, ఉపాధ్యాయ బృందం అబినంధించారు.

బయోమెట్రిక్.. అక్రమాలకు చెక్

అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుకు శ్రీకారం

100 కేంద్రాలు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక



అంగన్‌వాడీలో చిన్నారులకు పెడుతున్న పౌష్టికాహారం

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టనుంది. పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేనుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలపై ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు వస్తుండటంతో వాటికి అడ్డుకట్ట వేయడానికి సంస్కరణలు చేపట్టి.. బయోమెట్రిక్ హాజరును అమలు చేయనుంది. నెలనెలా బయోమెట్రిక్ ద్వారా నమోదు అవుతున్న హాజరు ప్రకారం పౌష్టికాహారాన్ని సరఫరా చేయాలని నిర్ణయించింది. ఆగాఖాన్ సంస్థతో సాంకేతిక పరమైన ఒప్పందం కుదుర్చుకుంది.

న్యూస్‌టుడే, పాలమూరు

జిల్లాలో మొత్తం 1,889 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 97,780 మంది చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్యను చదువుకుంటున్నారు. వీరితో పాటు కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం సరఫరా కోసం ప్రభుత్వం ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. అయినా పలుచోట్ల సరకులు పక్కదారి పడుతూ లబ్ధిదారులకు పౌష్టికాహారం సరగా అందడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్రాలు సరిగా నడవడం లేదని, పిల్లలకు బాలామృతం, ఇతర సరకులు, బాలింతలు, గర్భిణులకు ఒకపూట సంపూర్ణ భోజనం మెనూ ప్రకారం ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకనుంచి ఇవన్నీ లబ్ధిదారులకు సక్రమంగా అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు	1,889
వాటిలో పెద్ద కేంద్రాలు	1,736
చిన్న కేంద్రాలు	153
ఏడాది నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు	40,896
నాలుగు నుంచి ఆరేళ్ల వయసున్న చిన్నారులు	56,916
గర్భిణులు	11,656
బాలింతలు	13,541
పైలెట్‌గా ఎంపిక చేసిన సీడీపీవో ప్రాజెక్టులు	మహబూబ్‌నగర్ గ్రామీణం, అర్బన్, జడ్చర్ల

పైలెట్ ప్రాజెక్టుల్లో అమలు..: జిల్లాలోని మూడు సీడీపీవో ప్రాజెక్టులలోని వంద అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టుగా బయోమెట్రిక్ యంత్రాలను ప్రవేశ పెట్టనున్నారు. వాటి పరిధిలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి బయోమెట్రిక్ యంత్రాన్ని అమర్చి చిన్నారులు, గర్భిణులు, బాలింతల వేలిముద్రలను స్కానింగ్ చేసి, రాష్ట్ర కార్యాలయానికి అనుసంధానం చేయనున్నారు. ప్రతిరోజు హాజరు శాతాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి, తద్వారా పౌష్టికాహారాన్ని ఆయా కేంద్రాలకు పంపనున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద మహబూబ్‌నగర్ అర్బన్, మహబూబ్‌నగర్ గ్రామీణం, జడ్చర్ల సీడీపీవో ప్రాజెక్టుల పరిధిలోని వంద అంగన్‌వాడీ కేంద్రాల్లో దీన్ని అమలు చేయనున్నారు.

బయోమెట్రిక్‌తో పలు ప్రయోజనాలు.. : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు సమయపాలన పాటిస్తారు. ఉదయం 9 గంటలలోపే బయోమెట్రిక్ హాజరు పడాల్సిందే. లేకపోతే గైర్హాజరు అయినట్లే. కేంద్రాలకు తక్కువ మంది వస్తున్నా ఎక్కువ సంఖ్య చూపడానికి వీల్లేదు. పౌష్టికాహారంపై పర్యవేక్షణ పెరుగుతుంది. ప్రతి రోజు సక్రమంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు ప్రకారమే పౌష్టికాహారం అందిస్తారు. గుడ్లు, మురుకులు, బాలామృతం, బియ్యం, నూనె, కారం, పసుపు, చింతపండు, పప్పు తదితర సరకులు పక్కదారి పట్టడానికి ఆస్కారం ఉండదు.



అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు బరువులను తూస్తున్న కార్యకర్త



బయోమెట్రిక్ పనితీరును పరిశీలిస్తున్న ఐసీడీఎస్ జిల్లా అధికారి గోవిందరాజులు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే..: అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకే బయోమెట్రిక్ యంత్రాలను పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆగాఖాన్ సంస్థతో సాంకేతిక ఒప్పందం పూర్తి అయింది. వారితో కలెక్టర్ మాట్లాడారు. మంగళవారం నుంచే జిల్లాలో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రస్తుతం కొన్ని అంగన్‌వాడీలలో మాత్రమే పైలెట్ పథకం కింద ఎంపిక చేసి అమలు చేస్తున్నాం. వచ్చే రోజుల్లో అన్ని కేంద్రాలలో బయోమెట్రిక్ యంత్రాలను అమర్చుతాం.

- గోవిందరాజులు, మహిళా, శిశు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి, మహబూబ్‌నగర్

మత్స్యకారుల వివరాలు నెలాఖరులోగా అందించాలి

వీసీలో మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ డా.సువర్ణ

మహబూబ్‌నగర్ అర్బన్ : సొసైటీలో సభ్యులుగా ఉన్న మత్స్యకారుల సమగ్ర వివరాలు ఈ నెలాఖరులోగా జాతీయ మత్స్యకారుల సమాచారం (నేషనల్ ఫిషర్‌మెన్ డేటా) ఫిష్ కోబ్ ఫెడ్ వెబ్‌సైట్‌లో నివేదించాలని మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ డా.సువర్ణ జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం ఆమె హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ జిల్లా అధికారి మహ్మద్ ఖదీర్‌అహ్మద్, తదితరులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిష్‌కోబ్‌ఫెడ్ వెబ్‌సైట్‌లో మత్స్యకారుల సమగ్ర వివరాలు నివేదిస్తే వారికి రూ.4 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. జిల్లాకు కొత్తగా మంజూరు చేసిన రెండు కేజ్‌కల్చర్ యూనిట్లు వెంటనే ప్రారంభించాలన్నారు. 2017-18కు సంబంధించి చేప విత్తనాల పంపిణీకి సంబంధించిన ప్రణాళికలు నివేదించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్ని చెరువుల్లో చేపలు వదిలేందుకు నీళ్లు ఉన్నాయనే వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడీ ఖదీర్ అహ్మద్ జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలు నివేదించారు. అనంతరం చేప పిల్లల పంపిణీ, ఉత్పత్తి, కేజ్‌కల్చర్ గురించి వివరిస్తూ కొత్తగా మంజూరు అయిన కేజ్‌కల్చర్ యూనిట్లను త్వరలో కోయిల్‌సాగర్‌లో ప్రారంభిస్తామన్నారు. సమీక్షలో ఎఫ్‌డీవో అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లా వివరాలు నివేదిస్తున్న మత్స్యశాఖ అధికారి ఖదీర్‌అహ్మద్ తదితరులు

ఐటీ అధికారుల తనిఖీలు

నారాయణపేట : నారాయణపేట సరాఫ్ బజార్‌లోని ఓ నగల దుకాణంలో ఐటీశాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జీఎస్టీ అమలు ప్రక్రియలో భాగంగా ఐటీ అధికారులు ఆ దుకాణానికి చెందిన లావాదేవీల వివరాలను పరిశీలించినట్లు తెలిసింది. కాగా సరాఫ్‌బజార్‌కి ఐటీ అధికారులు వచ్చారనే సమాచారం వ్యాపించడంతో చిన్నచిన్న దుకాణాలన్ని మూతబడ్డాయి.

ఆర్ఐటీఐ కోర్సుల్లో మిగులు సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

మన్ననూర్, న్యూస్‌టుడే : గురుకుల పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్ఐటీఐ)లో మొదటి విడతలో భర్తీ కాని సీట్లకు అధికారులు మళ్లీ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 22 నుంచి 28 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని అమ్రాబాద్ మండలం మన్ననూరు పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ జయమ్మ మంగళవారం తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలకు అర్హత కల్పించనున్నామని చెప్పారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

24న డీఆర్‌డీఏ ఉద్యోగమేళా

పాలమూరు : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సేల్స్ బాయ్, పిజ్జా, బర్గర్ మేకింగ్ బాయ్స్, క్లీనింగ్ బాయ్స్ కోసం 70 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడానికి ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18-25 ఏళ్ల వయస్సు కలిగిన పురుషులు మాత్రమే మౌఖిక పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఎంపికైన వారికి రూ.10వేల వేతనంతోపాటు ఉచిత వసతి, భోజన సదుపాయం, ఇన్సెంటివ్, ఓటీ తదితర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఆ పైన చదివిన వారు మాత్రమే హాజరు కావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాలలో పని చేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 7288882214 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

మిషన్ కాకతీయపై ఇక ఆకస్మిక తనిఖీలు

టాస్క్‌ఫోర్స్ బృందాలతో పరిశీలన

నాణ్యత విభాగం సీఈ వెంకటేశ్వర్లు

ఉమ్మడి జిల్లా పనులపై సమీక్ష



మిషన్‌కాకతీయపై సమీక్షిస్తున్న నాణ్యత విభాగం సీఈ వెంకటేశ్వర్లు, చిత్రంలో నీటిపారుదలశాఖ సీఈ సురేష్‌కుమార్ తదితరులు

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : మిషన్ కాకతీయ కింద మరమ్మతులు చేస్తున్న చెరువు పనులపై ఇక నుంచి ఆకస్మిక తనిఖీలు చేయబోతున్నట్లు చిన్ననీటి పారుదలశాఖ నాణ్యత విభాగం చీఫ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజినీర్ సురేశ్‌కుమార్, నాణ్యత విభాగం ఎస్ఈ నరేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నీటిపారుదలశాఖ ఎస్ఈ ఆనంద్‌సాగర్‌తో కలిసి మహబూబ్‌నగర్‌లోని రోడ్లు భవనాలశాఖ అతిథి గృహంలో సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో నాలుగు జిల్లాలకు చెందిన చిన్ననీటి పారుదలశాఖ ఈఈలు, డీఈలు, ఉమ్మడి జిల్లా నాణ్యత విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిషన్ కాకతీయ పనుల నాణ్యతలో రాజీ పడేదిలేదన్నారు. ఇప్పటి వరకు జరిగిన మొదటి, రెండో విడత పనులను, ప్రగతిలో ఉన్న మూడవ విడత పనులను ఆకస్మిక తనిఖీలు చేసేందుకు నాణ్యత విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ బృందాలు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏ సమయంలోనైనా మిషన్ కాకతీయ పనుల తనిఖీకి చెరువుల వద్దకు చేరుకుంటాయన్నారు. చెరువుల్లో జరుగుతున్న మరమ్మతు పనులు నాణ్యతకు అనుగుణంగా జరిగేలా చూడాలని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా గుత్తేదారులపై అప్రమత్తతతో వ్యవహరించాలని ఆయా జిల్లాల ఈఈ, డీఈలకు సూచించారు. చెరువుల్లో కట్ట విస్తరణ, తూము, అలుగు, పంట కాల్వ నిర్మాణం పనులు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల్లో పూడికతీత నిబంధనలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఒక్కో జిల్లాలో మూడు విడతల్లో ఏమేరకు మిషన్ కాకతీయ పనులు జరిగాయో, ఎంత మేరకు బిల్లులు చెల్లింపులు చేశారో ఈఈల ద్వారా నివేదికలు పరిశీలించారు. రెండో విడతలో ఇంకా మిగిలిన పనులపై ఈఈ నుంచి సంజాయిషీ తీసుకున్నారు.

పెద్ద చెరువు పనుల తనిఖీ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువుపై జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యత విభాగం సీఈ వెంకటేశ్వర్లు, చిన్ననీటి పారుదల సీఈ సురేష్‌కుమార్ తనిఖీ చేశారు. కట్టపై జరుగుతున్న సీసీరోడ్డు పనులు చూశారు. ఈపాటికే నిర్మించిన పక్కగోడ పనులు చూసి లెవల్స్, ఫినిషింగ్ సరిగా లేదని, సరి చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు ఫరవాలేదన్నారు. ఇదిలా ఉంటే మహబూబ్‌నగర్‌లో సమీక్షకు ముందు అధికారులు నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.



పెద్దచెరువు కట్టపై సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న దృశ్యం

డీడీఆర్సీలో వసతులు ఎక్కడ?


డీడీఆర్సీలో నడవడం సాధన చేసేందుకు ఏర్పాటు చేసిన పరికరం

న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పట్టింపు లేదు

బ్యాంకు ఖాతాల్లో మూలుగుతున్న రూ.లక్షలు

జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం లక్ష్యాలు ఘనంగా ఉన్నాయి.. అమలు మాత్రం సరిగ్గా లేదు. జిల్లా ఆస్పత్రిగా ఉన్న సమయంలో కేంద్రాన్ని అక్కడ ప్రారంభించారు.. జనరల్ ఆస్పత్రిగా మారినప్పటికి అందులో అవసరమైన వసతులను సమకూర్చ లేదు. ఏళ్లు గడుస్తున్నా అవసరమైన పరికరాలు.. సిబ్బంది అందుబాటులో లేని పరిస్థితి ఉంది.. కనీసం అక్కడ పని చేస్తున్న సిబ్బందిని సైతం పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదు.. ఫలితంగా కేంద్రం ఏర్పాటు వల్ల ప్రయోజనం లేకుండా పోయింది.. పూర్తిస్థాయి సిబ్బంది.. వసతులు కల్పిస్తే జిల్లా ప్రజలకు అది పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుంది.

జిల్లా ఆస్పత్రిగా ఉన్న సమయంలో ఫిజియోథెరపీ విభాగంలో జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రారంభించారు. అది కూడా ఇదివరకు ఫిజియోథెరపీ పరికరాలు ఉండి నడుస్తున్న వాటిలో మాత్రమే ప్రారంభించారు. కొత్తగా ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయలేదు. తరవాత ఒక ఫిజియోథెరపిస్టు, ఆడియాలజిస్టుతోపాటు మరో ఉద్యోగిని నియమించారు. కాని ఈ విభాగాల్లో అవసరమైన పరికరాలను మాత్రం కొనుగోలు చేయలేదు. అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలని వీరు కోరినప్పటికి రెడ్‌క్రాస్‌కు సంబంధించిన అధికారులు ఇవ్వలేదు. ఫలితంగా జనరల్ ఆస్పత్రిలో ఉన్న పరికరాలతో విధులు నిర్వహిస్తున్నారు. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన కేంద్రంలో వసతులు లేకపోవడం కారణంగా ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఉపయోగం లేకుండా పోయింది.

బ్యాంకు ఖాతాల్లో రూ.లక్షలు.. : జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటు చేసేందుకు రూ.లక్షలు రెడ్‌క్రాస్‌కు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే వీటిని వినియోగించి కేంద్రాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. ఫలితంగా మంజూరు చేసిన నిధులు అలాగే ఖాతాల్లో మూలుగుతున్నాయి. జనరల్ ఆస్పత్రిగా మారిన తరవాత దీనిపై అధికారులు కొంత దృష్టి సారించారు. డీడీఆర్సీ పరిధిలో పని చేస్తున్న సిబ్బంది, వారికి కేటాయించిన విభాగాల గురించి ఆరా తీశారు. ఎలాంటి వసతులు లేకపోయినా ముగ్గురు ఉద్యోగులు పని చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేంద్రాన్ని నారాయణపేట ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. అయితే జిల్లాలో జాతీయ రహదారి ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. చాలా మంది బాధితులు కాళ్లకు, చేతులకు గాయాలై జనరల్ ఆస్పత్రికి వస్తారు. అలాంటి వారికి ఇలాంటి కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. జనరల్ ఆస్పత్రిలోనే ఉండడం వల్ల అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్న అభిప్రాయం ఉంది.

కేంద్రంతో ఉపయోగాలు..

- జిల్లాలో ఎంతమంది వికలాంగులు ఏ సమస్యలతో బాధపడుతున్నారో గుర్తించొచ్చు.
- ప్రజల్లో వికలత్వం రాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- వికలత్వంను ముందుగానే గుర్తించి అవసరమైన సేవలను అందించి వారు తిరిగి సాధారణంగా అయ్యేవిధంగా చూస్తారు.
- ఎవర్ికైనా మాటలు సరిగ్గా రాకపోయినా, మాట్లాడేందుకు ఇబ్బంది పడుతున్నా వారికి స్పీచ్ థెరపీ ద్వారా మాటలు తెప్పించేందుకు అవకాశం ఉంటుంది.
- దివ్యాంగులకు అవసరమైన ధ్రువపత్రాలు, బస్సు పాస్‌ల వంటి వాటిని జారీ చేసేందుకు సహకరిస్తారు.
- చిన్న చిన్న శస్త్రచికిత్సల ద్వారా వికలత్వాన్ని సరి చేసుకునే అవకాశం ఉంటే చేయిస్తారు.
- అవసరమైతే బాధితులకు స్వయం ఉపాధి రుణాలు ఇప్పించేందుకు సహకరిస్తారు.
- స్వయం ఉపాధి పొందేందుకు అవసరమైన శిక్షణ ఇప్పిస్తారు.

ఉన్నతాధికారుల దృష్టికి..



డీడీఆర్సీలో వసతులు లేవనే విషయాన్ని గుర్తించాం. దీనికోసం నియమించిన సిబ్బంది సైతం పూర్తి స్థాయిలో పని చేయడం లేదని తెలిసి, వారితో పూర్తి స్థాయిలో పని చేయించేందుకు చర్యలు తీసుకున్నాం. వీటిలో అవసరమైన పరికరాలు లేవు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పూర్తిస్థాయి వసతులతో పాటు సిబ్బందిని నియమించి కేంద్రం బాగా నడిచేందుకు చర్యలు తీసుకుంటాం.

- డా.రాంకిషన్, జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు

జడ్పీలో దస్త్రాల తనిఖీ


దస్త్రాలు తనిఖీ చేస్తున్న ఆడిటర్లు

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : జిల్లా పరిషత్తు ద్వారా మండల పరిషత్తు, పంచాయతీలు, పురపాలికలకు కేటాయించిన నిధుల తాలూకు లెక్కా ఖర్చుల నివేదికల ఆడిటింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. హైదరాబాద్ అకౌంటెంట్ జనరల్ (ఏజీ) కార్యాలయం నుంచి వచ్చిన ఆడిటర్ల బృందం జడ్పీలోని విభాగాలవారీగా ఖర్చు నివేదికలను తెప్పించి తనిఖీ చేపట్టారు. జడ్పీ సీఈవో కొమరయ్య ప్రక్రియను పరిశీలించారు. జడ్పీ ద్వారా గత కొన్నేళ్లుగా వెచ్చించిన కేంద్ర ప్రభుత్వ నిధులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు (బీఆర్‌జీఎఫ్), సాధారణ నిధులు (జనరల్ ఫండ్) ఆడిట్, 13వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక, జీపీఎఫ్, పరిపాలన విభాగాలకు సంబంధించిన నిధుల ఖర్చులకు సంబంధించిన ఆడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. 01.04.2014 నుంచి 2017 మార్చి వరకు మూడేళ్ల ఆడిటింగ్ నిర్వహిస్తున్నారు.

బీసీలు రాజ్యాధికారం దిశగా సాగాలి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహులు యాదవ్

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : బీసీలు రాజ్యాధికారం దిశగా సంఘటితంగా ముందుకు సాగాలని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహులు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రం భాజపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూడడం సరికాదన్నారు. బీసీ ఉప ప్రణాళిక కింద రూ.25 వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేస్తూ భాజపాలో చేర్చుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పడాకుల బాలరాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంబి రాజు, వెంకట్‌రాములు, శ్రీనివాసులు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగి వినయ్‌కుమార్, హన్మంతు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రుణాల పంపిణీలో వివక్ష : ఎస్సీ కార్పొరేషన్ నుంచి దళితులకు అందించే రుణాలు అధికారపార్టీ నాయకుల అనుచరులకే అందుతున్నాయని భాజపా దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నారా కొండయ్య ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని దుయ్యబట్టారు. దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కొండయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాస్, మిట్టమీది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో వేగం లేదు

వీసీలో రాష్ట్ర అటవీశాఖ పీసీసీఎఫ్ పీకే ఝా


సమీక్షలో జిల్లా వివరాలు నివేదిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, జిల్లా అధికారులు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : తెలంగాణకు హరితహారం రెండో విడతలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాలమూరులో అనుకున్న వేగం లేదని రాష్ట్ర అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ పీకే.ఝా అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాదు నుంచి జిల్లా అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, భవనాలశాఖ పరిధిలో హరితహారం పూర్తి మందకొడిగా సాగుతుందన్నారు. అటవీ ప్రాంతాల్లో చేపడుతున్న పనులు, వాటి పురోగతిపై సమీక్షిస్తూ అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. డిమాండ్ ఉన్న మొక్కలను మాత్రమే పెంచాలని అన్నారు. అటవీశాఖ అధికారులు ఎంపీడీవోలతో సమన్వయంతో సాగాలన్నారు. తెలంగాణకు హరితహారానికి కేటాయించిన నిధుల వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ అనుకున్న స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టలేకపోయామన్నారు. వర్షాలు కురిసిన వెంటనే లక్ష్య సాధనకు అవసరమైన మొక్కలు నాటేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. సమావేశంలో మహబూబ్‌నగర్ డీఎఫ్‌వో సీహెచ్.గంగారెడ్డి, డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి, దేవాదాయ శాఖ ఏసీ కృష్ణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, నీటిపారుదలశాఖ, జిల్లా అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె.. స్తంభించిన లావాదేవీలు



జోనల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మహబూబ్‌నగర్ (వ్యవసాయం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను, ఖాతాదారుల సమస్యలను పరిష్కరించడం లేదంటూ మంగళవారం జిల్లా కేంద్రంలో బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మెట్టుగడ్డలోని ఆంధ్రా బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు వివిధ బ్యాంకు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఖాతాదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ప్రధానంగా మొండి బకాయిల వసూలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వసూలుకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించని చర్యలను చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చెశారు. బ్యాంకు అవార్డు ఉద్యోగుల సంఘం జోనల్ ప్రధాన కార్యదర్శి హన్మంతు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఇమ్మాన్యుయేల్, ఆఫీసర్ల సంఘం ప్రధాన కార్యదర్శి మిన్నయ్య, జిల్లా సంఘం నాయకులు చంద్రశేఖర్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జోనల్ మేనేజర్ ధన్‌రాజ్‌కు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. బ్యాంకుల బంద్‌తో ఖాతాదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

నేటి నుంచి ఎంవీఎస్ కళాశాలలో జాతీయ సదస్సు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 'ప్రపంచీకరణ నేపథ్యంలో వినియోగదారుల విద్య, రక్షణ, సాధికారత' అనే అంశంపై బుధవారం నుంచి రెండురోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. దీనిని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజారత్నం, ఉన్నత విద్యాశాఖ సహాయ సంచాలకులు మెరియా యూనియస్‌లు ప్రారంభించనున్నారు. సెంటర్ ఫర్ కన్స్యూమర్ స్టడీస్, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ సహకారంతో జరుగుతున్న సదస్సుకు వివిధ రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు పత్ర సమర్పణ చేయనున్నారు. ఈ మేరకు కళాశాలలో అవసరమైన ఏర్పాట్లు చేశారు.



వనంలోని వివిధ రకాల మొక్కలు



స్మృతివనం.. జ్ఞాపకాలు పదిలం

హరితహారంతో వెల్లివిరిస్తున్న పచ్చదనం | మొక్కలు నాటిన ప్రముఖులు | సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

న్యూస్‌టుడే, అచ్చంపేట పట్టణం

ఒకప్పుడు కేవలం మైదానంలా ఉన్న పార్కు ఇప్పుడు పర్యటకులకు ఆహ్లాదం పంచుతోంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల జ్ఞాపకాలను పదిలం చేసుకోవాలనుకున్న వారికి వేదికగా మారింది. వారికి ఇష్టమైన వారి పేర ఇక్కడ ఒకమొక్క నాటి.. దాన్ని సంరక్షించుకొనే వెసులుబాటును అధికారులు కల్పించారు. ఆ పార్కుకు స్మృతివనం అని పేరుపెట్టారు. ఇప్పటి వరకు ఎందరో తమ పిల్లలు, కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకల సందర్భంగా, మృతి చెందిన వారి పేర కూడా మొక్కలు నాటుతూ ఈ స్మృతివనాన్ని మరింత పచ్చదనంతో నింపుతున్నారు. అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన రెండేళ్ల కిందట నగరపంచాయతీ వారు దీన్ని ఏర్పాటు చేశారు.



ఇటీవల మొక్క నాటుతున్న కలెక్టర్ శ్రీధర్, ఛైర్మన్ తులసీరాం నాయక్

రెండేళ్ల కిందట మొక్కలతో శ్రీకారం..: రెండేళ్ల కిందటి వరకు ఆర్టీసీ బస్టాండు పక్కన ఆ స్థలం ఖాళీగా ఉండేది. నగరపంచాయతీ అధికారులు ఈ స్థలాన్ని ఓ పార్కులా తీర్చిదిద్దాలని అప్పటి కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి స్మృతి వనానికి శ్రీకారం చుట్టారు. పట్టణానికే తలమానికంగా చేయాలనే ఉద్దేశంతో రెండేళ్ల క్రితం చర్యలు చేపట్టారు. అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ టీకే.శ్రీదేవి, ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు తో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా తొలి మొక్కను నాటించారు. తరవాత పలువురు తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. ఇటీవలే ప్రస్తుత జిల్లా కలెక్టర్ శ్రీధర్, నగరపంచాయతీ ఛైర్మన్ తులసీరాం సైతం ఈ వనాన్ని సందర్శించి రెండు వేపమొక్కలు నాటారు. ప్రాంగణమంతా కలియతిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రత్యేక ఏర్పాట్లు..

స్మృతివనంలోకి వచ్చే పర్యటకులు, కాలక్షేపం కోసం వచ్చేవారిని దృష్టిలో ఉంచుకొని నగర పంచాయతీ అధికారులు కొన్ని ప్రత్యేక ఏర్పాట్లను కల్పించారు. చిన్నారులు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా సామగ్రిని ఏర్పాటు చేశారు. దీంతో పాటు దాతల సహకారంతో సందర్శకులు కూర్చునేందుకు బెంచీలు పెట్టారు. సాయంత్రం వేళ సేదతీరడానికి వచ్చిన వారు అక్కడే కొద్ది సమయం కూర్చొని ఆహ్లాదాన్ని పొందుతున్నారు. నీళ్ల ట్యాంకు కింద కూడా బెంచీలు ఏర్పాటు చేసిన వివిధ రకాల దినపత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో పెట్టడంతో చిన్న గ్రంథాలయంగా ఉపయోగపడుతోంది. స్మృతివనం నిర్వహణకు ప్రత్యేకంగా ఒక కాపలదారును నియమించి పర్యవేక్షిస్తున్నారు. రోజంతా వివిధ పనుల్లో తీరికలేకుండా ఉండే పట్టణ ప్రజలు ప్రస్తుతం స్మృతివనంలో సాయంత్రం వేళ వచ్చి సేదతీరుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల పేర నాటిన మొక్కలను చూసుకొని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకొంటున్నారు.



నీళ్ల ట్యాంకు కింద మినీ గ్రంథాలయం

మొక్క నాటినవారే సంరక్షణ ఖర్చు పెట్టుకోవాలి..



స్మృతివనంలో ఎవరైన సరే వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం మొక్కలు నాటే అవకాశం కల్పిస్తున్నాం. అయితే మొక్కలు నాటిన వాళ్లే వాటి నిర్వహణ బాధ్యత, ఖర్చులు చూసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రత్యేకంగా అక్కడ కాపలాదారును నియమించాం. దీంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు సేదతీరేందుకు, సందర్శించుకునేందుకు అనువైన వాతావరణం నెలకొల్పాం. ఎక్కడా లేని విధంగా ప్రత్యేక వసతులు కల్పించాం. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే.. స్మృతి వనాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

- వెంకటేశ్వర్లు, నగరపంచాయతీ కమిషనర్, అచ్చంపేట

మేలుకుందాం.. మేలు కోరదాం

చెట్లను ప్రేమిస్తాం.. నీటిని సంరక్షిస్తాం.. సహనంతో అందరినీ మోసే భూమాతను పూజిస్తాం. వినాయక ఉత్సవాలు వచ్చేసరికి అన్ని మరిచిపోయి దేవుడి పేరుతో పర్యావరణానికి హాని తలపెడుతున్నాం. హంగులు, ఆర్భాటాల మాటున గంగను కలుషితం చేస్తున్నాం. జీవరాశుల మనుగడకు ముప్పును తెచ్చిపెడుతున్నాం. పర్యావరణానికి ఎంతో మేలు చేసే 21 రకాల ఆకులు, పిండి వంటలు, సహజ సిద్ధమైన ప్రసాదాలతో వినాయకుడిని పూజించే మనం.. విగ్రహాల ఏర్పాటులో మాత్రం ప్లాస్టరాఫ్ ప్యారిస్‌తో చేసిన రసాయన ప్రతిమలను పెడుతున్నాం. ఇకనైనా మేల్కొందాం.. పర్యావరణ పరిరక్షణకు చేయి చేయి కలిపి మట్టి గణపతి కోసం గట్టి ప్రతినతో ముందడుగు వేద్దాం.

– (న్యూస్‌టుడే) మహబూబ్‌నగర్ సాంస్కృతికం, అచ్చంపేట



మట్టి వినాయకులే ముద్దు

రంగుల విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు

విద్యార్థుల చొరవ

అచ్చంపేట గౌతమి ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండేళ్లుగా మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. రసాయనాలతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు గురించి ఉపాధ్యాయులు విద్యార్థులను జాగృతం చేసి మట్టి విగ్రహాలు తయారు చేయించటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మట్టి విగ్రహాల వల్ల కలిగే ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించి తల్లిదండ్రులను జాగృతం చేయాలని సూచిస్తున్నారు.



మట్టితో విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు

ప్రకృతితో అనుబంధం

వినాయకునికి, ప్రకృతికి విడదీయలేని అనుబంధం ఉంది. నలుగు పిండితో ప్రాణం పోసుకున్న గణనాథుడిని ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన మట్టితో తయారు చేసి పూజించాలి. హాని కలిగించే రసాయనాలతో తయారు చేసిన ప్రతిమలను పూజించటం సరైంది కాదు. వినాయకుడి పూజకు ప్రకృతి అందించే పూలు, వివిధ రకాల పత్రాలు ఉపయోగిస్తారు. మట్టికున్న శక్తి, పవిత్రత ఎంతో గొప్పది.

రక్షిత మహిళా సొసైటీ కృషి



మహబూబ్‌నగర్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో మట్టి వినాయకుడికి పూజలు (పాత చిత్రం)

అచ్చంపేట రక్షిత మహిళా సొసైటీ ప్రతినిధులు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందిస్తున్నారు. గతేడాది మట్టి గణపతులను తయారు చేసి నగర పంచాయతీ ఛైర్మన్ తులసీరాం ద్వారా ఉచితంగా పంపిణీ చేయించారు. ఈ ఏడాది కూడా మట్టి విగ్రహాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రసాయన విగ్రహాలను వాడటం ద్వారా కలిగే అనర్థాల గురించి సొసైటీ ప్రతినిధులు జయమ్మ, మాధవి, జ్యోతి, డా.ప్రవీణ, అంజలి ప్రజలకు అవగాహన కల్పిస్తూ అభినందనలు అందుకుంటున్నారు.



స్వర లహరి కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో గణేశ్ దీక్షతో మట్టి గణపయ్యకు పూజలు

సంప్రదాయం మరవద్దు

వినాయక చవితి వేడుక వెనుక ఎంతో నేపథ్యం ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి. అన్నింటా ముఖ్యమైనది 'పర్యావరణ హితం'. భాద్రపద మాసంలో వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకొంటాయి. ఈ మార్పులు ముఖ్యంగా చెరువుల్లోని నీటిని కలుషితం చేసేవిగా ఉంటాయి. నీటిని శుద్ధి చేసే వ్యవస్థ అందుబాటులో లేని పూర్వకాలంలో.. వినాయక చవితి వేడుకను వేదికగా మలుచుకున్నారు. ఉత్సవాల సందర్భంగా పూజకు వాడే ఆకులు, అలములు నీటిలో కలిపే సంప్రదాయాన్ని పాటించారు. ఈ పూజల్లో వాడే ఒక్కో పత్రానికి ఒక్కో ఔషధ గుణం ఉంది. ఇది శాస్త్రీయంగా నిరూపితమైంది. కొన్నింటికి నీటిని శుద్ధి చేసే గుణం. మరికొన్నింటికి జల చరాలకు వేగంగా ఆక్సిజన్ అందించే గుణాలుంటాయి. గరిక, మాచిపత్రం, బృహదీ పత్రం, బిల్వ పత్రం, దుర్వాయుగ్మం, దత్తురపత్రం, బదరీ పత్రం, అపమార్గ పత్రం, తులసీ పత్రం, చూచ పత్రం, కరవీర పత్రం, విష్ణుక్రాంత పత్రం, దేవదారు పత్రం, జాజి పత్రం, శమీపత్రం, అశ్వత్థపత్రం, అర్కపత్రం తదితరులు తమతమ పాత్రను ప్రకృతిలో సమర్థవంతంగా నిర్వర్తిస్తాయి. వీటితో పాటు పూజకు పెట్టే కలువ, తామర, చామంతి, బంతి, గన్నేరు, జిల్లేడు పూలు, మొక్కజొన్న కంకులు, వెలగకాయ, మారెడు కాయ, సీతాఫలం, మామిడి ఆకులకు ఔషధ గుణాలున్నాయి.



ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

విగ్రహాలు మెరిసిపోతూ ధగధగలాడేలా కనిపించేందుకు పాదరసం తదితర రసాయనాలు ఉపయోగిస్తారు. ఇది ఊపిరితిత్తులు, జీర్ణక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శరీరంపై పుండ్లు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. విగ్రహాలు ఆకర్షణీయంగా కనిపించేందుకు రేడియం ఉపయోగిస్తారు. ఇది కంటి కణజాలంపై ప్రభావం చూపుతుంది. విగ్రహాలు పగిలిపోకుండా ఉండేందుకు ఉపయోగించే ఇరీడియం మానవుని నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

- డా.తారాసింగ్, అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రి పర్యవేక్షకుడు

మట్టి విగ్రహాలతో గట్టి మేలు..



మహబూబ్‌నగర్ : బాలకేంద్రంలో తయారు చేసిన మట్టి విగ్రహాలతో చిన్నారులు

రంగుల విగ్రహాలతో తలెత్తే పరిణామాలపై అవగాహన ఉన్న పాలమూరు పట్టణంలోని కొందరు మండపాల నిర్వాహకులు మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. వ్యవ, ప్రయాసాలకోర్చి దూర ప్రాంతాల నుంచి మట్టి గణపయ్యలను తెచ్చుకుంటున్నారు. పట్టణంలో గతేడాది పదికి పైగా మండపాల్లో మట్టి వినాయకులనే నెలకొల్పి స్ఫూర్తిగా నిలిచారు. స్వర లహరి కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించటమే కాకుండా గణపతి దీక్షను కొనసాగిస్తున్నారు. కొన్నేళ్ల నుంచి జిల్లాకేంద్రంలో తీసుకవచ్చిన ఈ సంప్రదాయంతో చాలామందిలో మార్పు తీసుకవస్తున్నారు. మట్టిగణపతి విగ్రహానికే పర్యావరణానికి హాని కలుగని రంగులు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తున్నారు.

చిట్టి చేతులు.. గట్టి సందేశం

మహబూబ్‌నగర్ బాలకేంద్రంలో పలువురు చిన్నారులు బుజ్జి బుజ్జి మట్టి గణపయ్యల ప్రతిమలను తయారు చేస్తున్నారు. వీటిని ఇళ్లల్లో పెట్టి పూజించవచ్చు. చిత్రకారుడు రాజేశ్‌కన్నా ఆధ్వర్యంలో బాల కళాకారులకు శిక్షణనిచ్చి గణపతి ప్రతిమల తయారీకి ఊతమిస్తున్నారు. శివశక్తినగర్, సుభాష్‌నగర్, మున్సిపల్ కార్యాలయం ఎదుటనున్న నర్తకి, నటరాజ్ థియేటర్ల సమీపంలో మట్టి గణపతులను విక్రయించేందుకు సిద్ధంచేశారు.

భారీ విగ్రహమా.. భవిత ముఖ్యమా



రక్షితా మహిళా సొసైటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న నగర పంచాయతీ ఛైర్మన్ తులసీరాం

ఎక్కడ చూసినా వినాయక మండపాల నిర్వాహకులు పోటీపడి భారీ విగ్రహాలను నెలకొల్పుతున్నారు. వీటి తయారీలో ప్రధానంగా జిప్సంను 150 డిగ్రీల వరకు వేడి చేయగా వచ్చే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను, విషపూరిత రసాయనాలను వాడుతున్నారన్నది అందరికీ తెలిసిందే. వాటిద్వారా పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని తెలిసినా పట్టించుకోవడం లేదు. తాగునీటి కలుషితం, నీటి వనరుల్లో పేరుకపోతున్న వ్యర్థాలు, పూడిక వెరసి.. మన భవిష్యత్తును మనమే గరళంగా మార్చుకుంటున్నాం. మట్టి విగ్రహాలు తయారు చేసేవారు జిల్లాలో రెండు మూడు ప్రాంతాల్లో మాత్రమే ఉన్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించి మట్టి గణపయ్య ప్రతిమలను తయారు చేయించేందుకు పూనుకోవాలి.

వినాయకుడు ప్రకృతి ప్రేమికుడు



మట్టితో చేసిన విగ్రహాలు త్వరగా నీటిలో కరుగుతాయి. వినాయక చవితి రోజున వివిధ రకాల పత్రి, ఆకులతో వినాయకుడిని పూజిస్తాం. వీటిలో ఔషధ గుణాలు అధికంగా ఉంటాయి. వీటిని నీటిలో నిమజ్జనం చేయటం ద్వారా నీరు పరిశుభ్రం అవుతుంది. ఆరోగ్యం, పర్యావరణ సందేశం ఇచ్చే పండుగను ఆడంబరం పేరుతో అనారోగ్యకరం చేయటం తగదు. ఉత్సవాల సందర్భంగా పూజలు, ప్రసాదాలకు ఆకు దొప్పలు, విస్తర్లు, వెదురు బుట్టలు, కాగితపు కప్పులు, వరి గడ్డి ఉపయోగించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలి.

- రామ్మూర్తి, ఉమామహేశ్వరం అర్చకుడు, అచ్చంపేట

వేదాలు ఘోషిస్తున్నా..



మట్టితో చేసిన గణేశ్ ప్రతిమలను వాడాలని, ఆ మట్టిలో ఉండే విశేషాలను తెలుసుకోవాలని వేదాలు ఘోషిస్తున్నా.. నేడు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో చేసే విగ్రహాలపైనే మొగ్గుచూపుతున్నారు. మట్టితో తయారుచేసిన గణపయ్యను నిష్ఠతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి. నేటి యువజన సంఘాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి. మట్టి విగ్రహాలను పూజిద్దాం.. మనసార జీవిద్దాం.

- తోటపల్లి శ్రీకాంత్‌శర్మ, వేదపండితుడు

స్నేహమంటే ఇదేరా!

న్యూస్‌టుడే, ఉప్పునుంతల

స్నేహం గొప్పదనం ఎంత చెప్పినా తక్కువే. అవసరంలో ఆదుకొనేది వారే. ఆపదలో అక్కున చేర్చుకొనేది వారే. దీన్నే నిరూపిస్తున్నారు ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థులు. బాల్యమిత్రుల సంఘం ఏర్పాటు చేసుకొని తమలోని నిరుపేద మిత్రులను ఆదుకొంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కడానికి తోడ్పాటు అందిస్తున్నారు. వారి పిల్లల చదువులు నిరాటంకంగా సాగడానికి చేయూత అందిస్తున్నారు. ప్రమాదాల్లో మృతి చెందిన మిత్రుల కుటుంబాలను ఆదుకొంటున్నారు.

ఉప్పునుంతల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదో తరగతి వరకు చదివిన మిత్రులు తరవాత ఉన్నత చదువులకు వివిధ ప్రాంతాలకు వెళ్లారు. వారిలో కొందరు ఉద్యోగాలు సాధించారు. మరికొందరు వ్యాపారాలు పెట్టుకొన్నారు. మరికొందరు ఇతర పనులు చేసుకొంటూ జీవితాల్లో స్థిరపడ్డారు. 20 మంది పూర్వ విద్యార్థులు కలిసి బాల్యమిత్రుల సంఘం ఏర్పాటు చేసుకొని ఏటా కలుసుకొంటున్నారు. సమాజహిత కార్యక్రమాలు చేస్తూ.. పేదరికంలో ఉన్న బాల్యమిత్రులను ఆదుకొంటున్నారు. చదువుకొన్న పాఠశాల అభివృద్ధికి సాయం అందించారు.

ఇదిగో సేవలిలా..

బాల్యమిత్రుల్లో ఒకరైన ఉప్పునుంతలకు చెందిన సత్యమాచారి ఆరేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే అప్పటికప్పుడు రూ.50 వేలు అందించి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొన్నారు.

తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మరో మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన కుటుంబానికి రూ.10 వేలు సాయం అందించారు.

పేదరికంతో ఉన్న మిత్రుల పిల్లల చదువు కోసం తోడ్పాటు అందిస్తున్నారు.

పది మందికి ఉపయోగపడాలని..



పది మందికి ఉపయోగపడాలన్నదే మా బాల్యమిత్రుల సంఘం ఉద్దేశం. తోటి మిత్రులు ఆపదలో ఉంటే ఆదుకొంటున్నాం. పేదరికం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం కర్తవ్యంగా భావిస్తున్నారు. సమాజ సేవ కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించాం. మేము చదివిన పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించడానికి కూడా ఏర్పాట్లు చేస్తాం.

- బి.లక్ష్మీకాంత్, వ్యాపారి, ఉప్పునుంతల

సేవా కార్యక్రమాలపై దృష్టి



బాల్యమిత్రుల సంఘం నుంచి సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించుకున్నాం. చదువుకొన్న పాఠశాలకు రూ.22 వేలతో మైక్‌సెట్ అందించాం. మేము చదువుకొనేటప్పుడు ఎలాంటి సౌకర్యాలు లేవు. గురువుల ప్రోత్సాహంతోనే జీవితంలో స్థిరపడ్డాం. మేము మరికొందరికి సహాయ పడాలన్న ఉద్దేశంతోనే సంఘం పెట్టుకొన్నాం. నిరుపేదలకు వైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందిస్తాం.

- పి.వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి

నిరుపేద బాల్యమిత్రులను ఆదుకొంటున్న వైనం



జడ్పీహెచ్‌ఎస్‌కు మైక్‌సెట్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అక్షర జ్ఞానం నేర్పి పాఠశాలకు మైక్‌సెట్ అవసరం ఉందని జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు బాల్‌జంగయ్య పూర్వ విద్యార్థుల సంఘానికి తెలుపగా.. రూ.22 వేలతో మైక్‌సెట్‌ను కొనుగోలు చేసి ఇచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమవంతు తోడ్పాటు అందిస్తామని బాల్య మిత్రులు రాజగోపాల్, లక్ష్మీకాంత్, తిర్పతి రెడ్డి, శ్రీనివాసగౌడ్, పర్వతాలు,శేఖర్ తెలిపారు.

మిత్రులదంతా ఒకేమాట..



మేము పాఠశాలలో పదో తరగతి చదివేటప్పుడు 20 మంది ఉన్నాం. అందరం కలిసి సంఘం పెట్టుకొన్నాం. ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నాం. స్థానికంగా ఉండే మిత్రులు ఎలాంటి కార్యక్రమాలు చేస్తే మంచిదో చెబితే దాన్ని అందరం ముందుకు వచ్చి అమలు చేస్తున్నాం. అందరిదీ ఒకేమాటగా సాగుతున్నాం. ఇకనుంచి గ్రామస్థులు, విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలపై దృష్టి పెడతాం.

- మర్యాద కృష్ణారెడ్డి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

ఇతరులకు సాయం చేయాలన్న లక్ష్యం..



మేము స్థిరపడ్డాం. ఇతరులకు సాయపడాలన్న ఉద్దేశంతోనే సంఘం పెట్టుకొన్నాం. అదే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. మా సేవలు మరింత విస్తృతం చేసి మరింత మందికి సాయపడాలని నిర్ణయించుకొన్నాం. పేద విద్యార్థుల చదువుకు సాయం అందించి ఆదుకొంటాం.

- నజీర్‌పాషా, ప్రైవేట్ లెక్చరర్



అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!


టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరపున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Partలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట

చుక్కలు కలపండి



బొమ్మలో ఉన్నవే



బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పదీ అందులోనే ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear

సేంద్రియ సాగు లక్ష్యం.. అమలులో నిర్లక్ష్యం

మూడేళ్లుగా ప్రకటనలకే పరిమితం

రైతుల ఎంపికతోనే సరి


రసాయన మందు పిచికారి చేస్తున్న రైతు

న్యూస్‌టుడే, నర్వ

రసాయన ఎరువులు వేయనిదే పంట దిగుబడి రాదనే ఆలోచన నుంచి రైతును విముక్తి చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2015 సెప్టెంబర్‌లో సేంద్రియ సాగుకు సన్నద్ధం చేసింది. పరంపరాగత్ కృషి వికాస్ పథకం పేరుతో జిల్లాలోని అన్ని వ్యవసాయ క్లస్టర్ల పరిధిలో సేంద్రియ సాగుకు లక్ష్యం నిర్ధేశించారు. ప్రతి మండలంలో 50 ఎకరాల చొప్పున సాగు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించిన ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. ప్రస్తుత వానా కాలంలోనూ సాగుకు సంబంధించి రైతు వివరాలను అంతర్జాలంలో నమోదు చేయడం వరకే పరిమితం అయింది.

వ్యవసాయంలో సేంద్రియ సాగు పద్ధతులను పూర్తిగా అమలు చేసేందుకు ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులకు బాధ్యతను అప్పగించారు. ఒక్కో వ్యవసాయాధికారికి కనీసం 50 ఎకరాల చొప్పున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,200 ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులను ఎంపిక చేశారు. ఈ మేరకు గ్రామాల్లో ఎంపిక చేసిన రైతులకు సేంద్రియ ఎరువుల తయారీ, వేప నూనెల కషాయం తయారు చేసే పద్ధతులపై రెండేళ్ల కిందట శిక్షణలు ఇచ్చారు. కాగా ఈ సాగుకు సంబంధించి సేంద్రియ ఎరువులు, కషాయాల కొనుగోలుకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ సమకూర్చని పరిస్థితుల్లో అధికారులు సైతం వెనుకంజ వేస్తున్నారు.

ప్రోత్సాహం కరవు..

గ్రామస్థాయిలో రైతులకు కనీస అవగాహన లేకపోవడం ఒక కారణమైతే.. అధికారుల నుంచి పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందక రైతులు నిరుత్సాహం చెందారు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నిర్ధేశించి మూడేళ్లు గడుస్తున్న వ్యవసాయ శాఖ పరంగా ఎక్కడా సేంద్రియ విధాన సాగుకు ముందడుగు పడలేదు.

విరివిగా రసాయన మందులు.. : ఉమ్మడి పాలమూరు జిల్లాలోనూ ఏటా ఖరీఫ్‌లో సాగు చేసే 7.53 లక్షల హెక్టార్లు, రబీలోనూ 2.60 హెక్టార్ల విస్తీర్ణంలో పలు రకాల పంటలను సాగు చేస్తున్నారు. ఏటా రసాయన ఎరువుల కొనుగోలు కోసం అప్పులు చేసి మార్కెట్లో రైతులు రూ. లక్షల్లో వ్యయం చేస్తున్నారు. అయినా ఆశించిన దిగుబడులు రాక పెట్టుబడులు అధికమై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఫలితంగా పండించిన పంట ఉత్పత్తులే కాకుండా రసాయన ఎరువుల వల్ల భూమి కాలుష్యానికి గురవుతోంది. జిల్లాలోని 3,200 ఎకరాల్లో తొలి ఏడాది ప్రయోగాత్మకంగా సేంద్రియ సాగు చేపట్టి వాటి ఫలితాల ఆధారంగా జిల్లా మొత్తం విస్తరింపజేయాలని సంకల్పించినా లక్ష్యం నెరవేరడం లేదు.

కనీస అవగాహన లేదు..



సేంద్రియ సాగు పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని చేసే విధి విధానాలపై రైతులకు కనీస అవగాహన కొరవడింది. వ్యవసాయ శాఖ తరపున ఏటా వానాకాలానికి ముందు గ్రామాల్లో రైతు సమావేశాలు ఏర్పాటు చేసిన పూర్తి స్థాయిలో సేంద్రియ విధానంపై వివరించడం లేదు. ఈ పంట ఉత్పాదకాలకు మార్కెట్లో మంచి ధర వచ్చే అవకాశం ఉండటంతో రైతులకు ప్రోత్సాహకంగా రాయితీపై సేంద్రియ ఎరువులు అందిస్తే రైతులు ఈ సాగుకు ముందుకొచ్చే అవకాశం ఉంది.

- పల్లె రాంరెడ్డి, రైతు, నర్వ

బడ్జెట్ ఇంకా రాలేదు..



మహబూబ్‌నగర్ జిల్లా వరకు సేంద్రియ సాగుకు సంబంధించి తమకున్న లక్ష్యాన్ని తప్పకుండా చేస్తాం. కాకపోతే ప్రత్యేక బడ్జెట్ రావాల్సి ఉన్నప్పటికీ ఇంకా నిధులు విడుదల కాలేదు. అయితే అన్ని మండలాల్లో ఎంపిక చేసిన రైతులకు ఎరువుల తయారీకి సంబంధించిన ప్రత్యేక శిక్షణలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

- సుచరిత, జిల్లా వ్యవసాయాధికారి, మహబూబ్‌నగర్

దళితుల ప్రాణాల కన్నా ఇసుక లారీలే ఎక్కువా!

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ


మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

నర్వ, న్యూస్‌టుడే : నేరెళ్లలో ఇసుక లారీల రవాణాలో నలుగురు దళితులు చనిపోతే ప్రభుత్వం.. మా ప్రాణాల కంటే ఇసుక లారీలకే ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని గమనించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం నర్వ మండలంలోని కల్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు ఆయన హాజరై అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. కలిసికట్టుగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల చేతుల్లోకి వెళ్లిపోయిందని, సాధించుకున్న తెలంగాణలో దళితులవి భాంచన్ బతుకులు అయ్యాయని ఆరోపించారు. తెదేపా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళిత సామాజిక వర్గం నుంచి ముగ్గురు మంత్రులు ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురి నుంచి ఒక్కరికే పరిమితం చేయడం దళితులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70ఏళ్లు అవుతున్నా ఆర్థిక, రాజకీయ, సమానత్వాలకు నోచుకోక నేటికీ చాలా కులాలు వివక్షకు గురవుతున్నాయని విమర్శించారు. 23 ఏళ్లుగా మాదిగల వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఉద్యమం చివరి దశకు చేరిన నేపథ్యంలో మరోదశ యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి ప్రమీలవెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ రత్నమ్మవిజయ్, విగ్రహదాత దండు అయ్యప్ప, రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య మాదిగ, మహేశ్వర్‌రెడ్డి, మక్తల్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహులు, గోవర్ధన్ పాల్గొన్నారు.

మృత్యువు పగబట్టింది

నిద్రలోనే చనిపోయిన తమ్ముడు

అంత్యక్రియల్లో దిగులుతో అన్న

నెల కింద రోడ్డు ప్రమాదంలో తండ్రి

కేతిరెడ్డిపల్లిలో విషాద ఛాయలు



కృష్ణయ్య, అంజయ్య (పాత చిత్రాలు)

బాలానగర్, న్యూస్‌టుడే : మృత్యువు పగబట్టింది. నెల రోజుల వ్యవధిలో ముగ్గురిని బలి తీసుకుని కుటుంబాన్ని తీవ్ర విషాదంలో నింపింది. పరిశ్రమలో పనికి వెళ్లివచ్చిన తమ్ముడు అకాల మరణం చెందగా.. అంత్యక్రియలు నిర్వహిస్తూ ఆయన అన్న కూడా మృత్యువాత పడిన సంఘటన మంగళవారం బాలానగర్ మండలం కేతిరెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వారి తండ్రి కూడా ఇటీవలే మరణించటం అందరినీ కంటనీరు పెట్టించింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. కేతిరెడ్డి పల్లికి చెందిన కృష్ణయ్య(30) గుండ్లపొట్లపల్లి గ్రామ సమీపంలోని జీటీఎన్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం పరిశ్రమలో విధులు ముగించుకుని ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. ఆయన నిద్రలోనే తుదిశ్వాస విడిచాడు. మంగళవారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో గ్రామ సమీపంలో కృష్ణయ్య మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తుండగా ఆయన అన్న అంజయ్య(35) శ్మశానంలోనే మృతిచెందాడు. కృష్ణయ్య, అంజయ్యల తండ్రి కేశన్న నెల కింద బాలానగర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కృష్ణయ్యకు భార్య సుమిత్ర, కుమారుడు రాజు, కూతురు ఉన్నారు. అంజయ్యకు భార్య అలివేలు, కుమార్తెలు వరమ్మ, వనిత, అనిత, కుమారుడు రాజు ఉన్నారు. సోదరుల అకాల మరణంతో కుటుంబం కన్నీటి సంద్రం కాగా. కేతిరెడ్డిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

బస్సులో కండక్టర్ హఠాన్మరణం


కూర్చున్న సీటులోనే మృతి చెందిన కృష్ణకుమార్

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), మహబూబ్‌నగర్ గ్రామీణం : ఆస్పత్రికి బయలుదేరిన కండక్టర్ బస్సులోనే హఠాన్మరణం చెందారు. సంఘటన వివరాలు మహబూబ్‌నగర్ రెండో పట్టణ ఎస్‌ఐ రాఘవేందర్ కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా వీపనగండ్లకు చెందిన కృష్ణకుమార్ (36) షాద్‌నగర్ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న ఆయనకు సోమవారం ఛాతిలో నొప్పి రావడంతో అక్కడి వైద్యుల వద్ద చూపించుకున్నారు. ఆ తరవాత కూడా నొప్పి తగ్గకపోవడంతో మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో చూపించుకునేందుకు ఒక్కరే నాగర్‌కర్నూల్‌లో బస్సు ఎక్కారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చిన వెంటనే బస్సులో నుంచి దిగాలని విధులు నిర్వహిస్తున్న కండక్టర్, డ్రైవర్ చెప్పినా స్పందించలేదు. ఆయన మృతి చెందినట్లు గుర్తించిన వారు ఆర్టీసీ అధికారులతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. గుండెపోటుతోనే కృష్ణకుమార్ మృతి చెందినట్లు ఆయన భార్య లోకేశ్వరి అలియాస్ కల్పన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కృష్ణకుమార్‌కు నాలుగు నెలల క్రితమే వివాహమైంది. ఆయన భార్య వీఆర్వోగా పని చేస్తున్నారు. సంఘటన గురించి తెలియగానే షాద్‌నగర్, మహబూబ్‌నగర్ డిపోలకు చెందిన పలువురు ఆర్టీసీ కార్మికులు, టీఎంయూ, టీజేఎంయూ నాయకులు ఆసుపత్రికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు.

భగీరథ పనుల్లో అపశ్రుతి..

క్రేన్ కిందపడి ఆపరేటర్ మృతి


సంఘటనా స్థలంలో సోనుయాదవ్ మృతదేహం

కల్వకుర్తి పట్టణం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని సుద్దకల్ వాగు సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రం కిందపడి ఉత్తరప్రదేశ్‌కు చెందిన సోనుయాదవ్(30) అనే యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై జలంధర్‌రెడ్డి కథనం మేరకు.. భగీరథ పనులకు ఉపయోగిస్తున్న క్రేన్ డ్రైవర్‌గా(ఆపరేటర్) పనిచేస్తున్న సోనుయాదవ్ సుద్దకల్ వద్ద రోజువారిగానే పైపులను క్రేన్ సాయంతో సరి చేస్తున్నారు. సహాయకుడుగా ఉన్న వ్యక్తి క్రేన్‌కు సంబంధించిన మరమ్మతులు చేస్తుండగా దానిని గమనిస్తూ హైడ్రాలిక్ కింద ఉండడంతో అది ఒక్కసారిగా అతనిపై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : గద్వాల పట్టణంలో రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ముజిబుర్ రహమాన్ కథనం మేరకు.. పట్టణ శివారులోని ప్రభుత్వ మహిళా కళాశాల నూతన భవనం సమీపంలో రైలు సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనగా అతడు అక్కడిక్కడే మృతిచెందాడు. ఉదయం స్థానికులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

చికిత్స పొందుతూ శేరుపల్లి విద్యార్థి మృతి


ఆనంద్(పాత)

శేరుపల్లి(శ్రీరంగాపురం), న్యూస్‌టుడే : ఉపాధ్యాయుడు మందలించాడని ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన మండలంలోని శేరుపల్లికి చెందిన ఆనంద్(10) హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడని పెబ్బేరు మండల విద్యాశాఖాధికారి జయరాములు తెలిపారు. శేరుపల్లి ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ఆనంద్ ఈనెల 17న ఉపాధ్యాయుడు మందలించాడని ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొన్నాడు. కుటుంబసభ్యులు వనపర్తికి, అక్కణ్నుంచి మహబూబ్‌నగర్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు శ్రీరంగాపురం ఎస్సై ముత్తయ్య తెలిపారు.

విద్యార్థి కుటుంబానికి రూ.1.50 లక్షల పరిహారం

మండలంలోని శేరుపల్లిలో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఆనంద్ కుటుంబానికి ప్రభుత్వం రూ.1.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక గొర్రెల యూనిట్ ఇస్తున్నట్లు వనపర్తి రాజస్వ మండలాధికారి చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం విద్యార్థి మృతదేహానికి రంగాపూర్‌లో అంత్యక్రియలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన చంద్రారెడ్డి ఈ మేరకు ప్రభుత్వ ప్రకటనను తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యార్థి చదువుతున్న పాఠశాల ఉపాధ్యాయుడిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని, ఆయన్ను యథావిధిగా కొనసాగించాలని పలువురు ఉపాధ్యాయులు ఆర్డీవోను కోరారు.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' – 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' – 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guidelines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
✦ వ్యవధి: ఏడాది.
✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***
✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.
✦ రిజిస్ట్రార్ - 1.
✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
✦ జూనియర్ ఇంజినీర్ - 3.
✦ స్టాఫ్ నర్స్ - 4
✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116
✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
✦ పట్వారీ - 140
✦ లీగల్ అసిస్టెంట్ - 13
✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
✦ ప్రైమరీ టీచర్ - 4366
✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
✦ డ్రాయింగ్ టీచర్ - 295
✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్సెస్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
✦ మ్యూజిక్ టీచర్ - 46
✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: ***15 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16
✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: ***6 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✦ చివరి తేదీ: **4 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ సీట్ల సంఖ్య: 23.
✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

ఆముదం పంటకు చీడపీడల బెడద

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి



ఆముదం పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త తదితరులు

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులు తేలికపాటి భూముల్లో ఆముదం పంటలను సాగు చేశారు. ప్రస్తుతం వాతవరణం అనుకూలించకపోవడం, సరైన వర్షాలు లేకపోవడంతో పంట బెట్టలకు గురైంది. అదే సమయంలో ఆముదం పంటపై తెగుళ్ల బెడద అధికమైందని మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన ఆముదం పంటలను పరిశీలించారు. ప్రస్తుతం ఆముదం పంటలో పొగాకు లద్దెపురుగు, దాసరి పురుగు, కాయ కుళ్లు తెగులు ఆశించినట్లు గుర్తించామన్నారు. తెగుళ్లతో పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని.. రైతులు పొగాకు లద్దెపురుగు నివారణకు ఏసిఫేట్ మందును లీటరు నీటికి 1.6 గ్రాముల మందును కలిపి మొక్కలపై పిచుకారి చేయాలని సూచించారు. దాసరి పురుగు నివారణకు మొదటిదశలో లార్వాగా ఉన్నప్పుడు అయిదు మిల్లీలీటర్ల వేపనూనే లేదా ప్రొఫినోఫాస్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేస్తే దాసరి పురుగు ఉధృతి తగ్గించవచ్చన్నారు. కాయకుళ్లు తెగుళ్ల నివారణకు కార్బండిజం మందును లీటరు నీటికి ఒక గ్రాము వేసి గొల తడిచే విధంగా మొక్కలపై పిచికారి చేస్తే తెగుళ్లను అరికట్టవచ్చని తెలిపారు. రైతులు సూచనలు, సలహాల కోసం మదనాపురం మండల కేంద్రంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రందించాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాప్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ప్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: బెస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్లప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 డట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోపాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి.



వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

తక్కువ ప్రీమియంతోనే సదుపాయం | అయిదేళ్లు దాటిన పశువులకు అవకాశం

పాడికి బీమా.. రైతుకు ధీమా



పాడి రైతు గతేడాది తనింటి ముందు ఉన్న రూ.60 వేల విలువ చేసే గేదెకు లేదా ఆవుకు బీమా చేయాలంటే రూ.2,500 వరకు ప్రీమియాన్ని చెల్లించేది. ఈ మొత్తం చెల్లించడానికి పాడి రైతులు ఇబ్బంది పడే వారు. కాని ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం అతి చౌకతో బీమా సదుపాయాన్ని అన్నదాతల ముందుకు తీసుకు వచ్చింది. కేవలం రూ.630 చెల్లిస్తే చాలు మూడేళ్ల వరకు గేదెకు, ఆవుకు బీమా సదుపాయాన్ని కల్పించింది. ఇంటి ముందున్న పశువులు మృతి చెందితే రూ.60 వేల వరకు పరిహారం పొందవచ్చని ఉత్తర్వులను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన నిధులను కూడా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థకు విడుదల చేసింది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు రూ.48 లక్షలను కేటాయించగా, ఇందులో ఎస్సీ, ఎస్టీలకు రూ.8 లక్షలను కేటాయించింది. ఈ మొత్తం ఖర్చుకాగానే ఇంతే మొత్తం మళ్లీ ఇచ్చేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది.



పశువులకు బీమా ట్యాగ్‌లు వేస్తున్న దృశ్యం

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పశువుల బీమా పాడిరైతులు, ఇతర అన్నదాతలు అయిదు సంవత్సరాలు నిండిన పశువులన్నింటికి ప్రీమియాన్ని చెల్లించవచ్చు. ఈ పథకం కింద దేశవాళీ, సంకరజాతి, చూలుకట్టిన, ఇతర పాడి పశువులకు వర్తిస్తుంది. 10 సంవత్సరాలలోపు, అయిదు సంవత్సరాలపైబడిన వాటికి మాత్రమే బీమా వర్తిస్తుంది. పశు వైద్యులు నిర్ధరించిన మార్కెట్ విలువ ప్రకారం మాత్రమే బీమాను చేస్తారు. రైతులు నిర్ధారించిన ధరలను పరిగణనలోకి తీసుకోరు. ఉదాహరణకు రైతు తన ఇంటి ముందు ఉన్న పశువు ధర రూ.90 వేలు అని బీమా చేస్తే చెల్లదు. స్థానిక పశువైద్యశాఖ అధికారి నిర్ధరించిన మొత్తాన్నే పరిగణనలోకి తీసుకొని బీమా చేయిస్తారు. పాలసీ వ్యవధి ఒక సంవత్సరమైనా తీసుకోవచ్చు లేదా మూడేళ్లయినా తీసుకోవచ్చు. ఒక సంవత్సరానికి పాలసీ తీసుకుంటే మార్కెట్ విలువ ప్రకారం అంటే వైద్యాధికారి నిర్ధరించిన ధర ప్రకారం 1.77 శాతం మార్కెట్ విలువను ప్రీమియంగా చెల్లించాలి. మూడేళ్లకయితే మార్కెట్ విలువలో 5.25 శాతం రైతులు మొత్తాని చెల్లించాల్సి ఉంటుంది. ఒక పాడిరైతు అయిదు పశువులకు బీమాను చేయించుకోవచ్చు.

బీమా మొత్తం	ప్రీమియం	
	I సంవత్సరం	3 సంవత్సరాలు
రూ. 10,000	రూ. 35	రూ. 105
రూ. 20,000	రూ. 71	రూ. 210
రూ. 30,000	రూ. 106	రూ. 315
రూ. 40,000	రూ142	రూ. 420
రూ. 50,000	రూ. 177	రూ. 525
రూ. 60,000	రూ. 212	రూ. 630



చనిపోయిన వెంటనే సమాచారమివ్వాలి : ప్రమాదాల ద్వారా, ప్రకృతి వైపరీత్యాల ద్వారా, వ్యాధుల ద్వారా బీమా చేసిన పశువులు మృతి చెందితే ఈ పరిహారాన్ని అన్నదాతలు, పాడిరైతులు పరిహారంగా పొందవచ్చు. పశువులు చనిపోయిన వెంటనే సమాచారాన్ని స్థానిక పశు వైద్యాధికారికి తెలియజేయాలి. పశు వైద్యాధికారి, బీమా కంపెనీ ప్రతినిధి వచ్చి పోస్టుమార్టం జరిపిన తరవాతే పరిహారం బ్యాంకులో జమ చేస్తారు. మొదటగా బీమా ప్రీమియం చెల్లించిన 15 రోజుల్లో పథకం అమలులోకి వస్తుంది. బీమా చేసుకున్న దానికి తప్పకుండా ట్యాగ్ వేసుకోవాలి. ఈ ట్యాగ్ వేసుకోలేకపోతే బీమా వర్తించదు. పశువులకు బీమా చేయించుకోదలచిన వారు స్థానిక పశు వైద్యాధికారులను లేదా గోపాలమిత్రలను, గోపాలమిత్ర పర్యవేక్షకులను సంప్రదించాలి.

- సాయికుమార్, సీఈవో, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ

ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర : ఈయూ



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సాయిరెడ్డి

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సాయిరెడ్డి ధ్వజమెత్తారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల సాధనకు ఈయూ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ డిపో ఎదుట మంగళవారం చేపట్టిన ఒకరోజు దీక్షలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీలో రోజురోజుకు ప్రైవేటు బస్సుల సంఖ్య పెరుగుతోందని, గుర్తింపు సంఘం టీఎంయూ ప్రైవేటు బస్సుల టెండర్ల వ్యవహారాన్ని అడ్డుకోవడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 5 వేల ప్రైవేటు బస్సులను ఆర్టీసీలో కొనసాగించేందుకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ప్రైవేటు బస్సుల కొనసాగింపు చర్యలను నిరసిస్తూ ఈయూ ఆధ్వర్యంలో ఈనెల 29న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల ఉద్యోగ, కార్మికులతో కలిసి చలో ఆర్ఎం కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు సాయిరెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం ఆర్టీసీలో ప్రైవేటు బస్సులను రద్దు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కార్మికులకు రావాల్సిన పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు మద్దతు ప్రకటించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ సకల జనుల సమ్మెతో తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఆర్టీసీ కార్మికుల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యమ సమయంలో ఆర్టీసీలో ప్రైవేటీకరణ లేకుండా చేస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎక్కడికక్కడ ఆర్టీసీలో అద్దె బస్సుల కొనసాగింపునకు పచ్చజెండా ఊపారన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి బాలకిషన్, ఈయూ జిల్లా కార్యదర్శి జి.సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు జబ్బార్, సంయుక్త కార్యదర్శి ఇంతియాజ్, డిపో కార్యదర్శి ఎస్ఎం పాషా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని..

27, 28 తేదీల్లో ఆటల పోటీలు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27, 28 తేదీల్లో స్టేడియం మైదానంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో టీవీఎల్ సత్యవాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ క్రీడాకారులు, కోచ్, క్రీడా సంఘం, యువజన సంఘాలకు అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, ఈత, బెస్ట్ ఫిజిక్, 10 మీటర్ల నడక, 20 మీటర్ల నడక 3ఏళ్లలోపు, 5 ఏళ్లలోపు చిన్నారులకు బేబీ సైకిల్ రేస్ ఉంటాయని తెలిపారు. అలాగే ఉత్తమ క్రీడా శిక్షకుడు, ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ క్రీడాకారిణి, ఉత్తమ క్రీడా సంఘం, ఉత్తమ పీఈటీ, ఉత్తమ పీడీ, ఉత్తమ యువజన సంఘం (హరితహారం) అవార్డులకు 30 ఆగస్టు 2016 నుంచి 25 ఆగస్టు 2017 మధ్య ఆడిన క్రీడాంశాల ఆధారంగా అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు ఈ నెల 26 మధ్యాహ్నం 3గంటల లోపు అందేలా పంపించాలని సూచించారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి త్రోబాల్ జూనియర్స్ టోర్నీకి తెలంగాణ జట్టుకు జిల్లా నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. రాష్ట్ర బాలుర జట్టుకు అద్నాన్ ఘనీ, కార్తీక్, బాలికల జట్టుకు భువనేశ్వరి ఎంపికయ్యారు. జాతీయ స్థాయి టోర్నీ కర్ణాటకలోని మైసూరులో ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను జడ్పీ మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో త్రోబాల్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాదత్‌ఖాన్, జియాఉద్దీన్, సోహెల్, రామ్మోహన్, వేణుగోపాల్ అభినందించారు.


ఎంపికైన క్రీడాకారులతో సంఘం సభ్యులు

ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలి


త్రోబాల్, నెట్‌బాల్ జట్లతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : జోన్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జడ్పీ మినీ మైదానంలో పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) త్రోబాల్, నెట్‌బాల్ అండర్-14, 17 బాలబాలికల మహబూబ్‌నగర్ జోన్ జట్ల ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యే ప్రారంభించగా, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో టెన్నికాయిట్ జిల్లా అండర్-14,17 బాల,బాలికల జిల్లా జట్లను ఆ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ పోటీల నిర్వహణలో జిల్లా ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈసారి కూడా కేటాయించిన రాష్ట్ర, జాతీయ స్థాయి టేబుల్‌టెన్నిస్ టోర్నీలు విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని తనవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎం.హన్మంతుగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు వేణుగోపాల్, జగన్‌మోహన్ గౌడ్, సాదత్‌ఖాన్, నిరంజన్‌రావు, విలియమ్, బాలరాజయ్య, రామేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, సొహెయిల్, బాలు, సాదిక్, రామ్మోహన్, సత్యనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. జోన్ జట్ల ఎంపిక ప్రక్రియలో మహబూబ్‌నగర్‌తోపాటు నాగర్‌కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి 350 మంది బాల, బాలికలు పాల్గొన్నారు.

వైద్య వృత్తి విలువ పెంచేందుకు ప్రయత్నించాలి

వైద్య కళాశాల సంచాలకులు డా.అశోక్‌రెడ్డి


విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న కళాశాల సంచాలకులు, ఇతర అధికారులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కొత్తగా వైద్య విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులు వైద్య వృత్తి విలువలను పెంపొందించేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వ వైద్య కళాశాల సంచాలకులు డా. అశోక్‌రెడ్డి కోరారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వైద్య వృత్తిలో వ్యాపార ధోరణి బాగా పెరిగిందని తెలిపారు. ఫలితంగా విలువలు పడిపోతున్నాయని, కొత్తగా వస్తున్న తరం ఇలాంటి పరిస్థితుల వైపు వెళ్లకుండా విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థులు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. క్రమశిక్షణతో వైద్య విద్యను అభ్యసించాలని సూచించారు. వైద్య కళాశాల కొత్తది కావడంతో విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించలేకపోతున్నట్లు చెప్పారు. అయినప్పటికి ఉన్నవాటిలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఏడాదిలో కళాశాల సొంత భవన నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు. అప్పుడు పూర్తి స్థాయి వసతులు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డా.సునందిని, డా. ఉషారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని సూచించారు. జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డా.రాంకిషన్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిలోకి సేవ చేయాలనే ఆలోచనతోనే రావాలని సూచించారు. వ్యాపారంగా వృత్తిని చూస్తే ఉపయోగం లేదని తెలిపారు. కళాశాలతోపాటు ఆస్పత్రిలో అవసరమైన సౌకర్యాలు ఉన్నాయని వీటిని వినియోగించుకొని చక్కగా చదవాలని కోరారు. మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలకు సరైన వైద్య సేవలు అందవని, అలాంటి చోట పని చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య కళాశాల విభాగ అధిపతులు డా.సుజాతరాణి, డా.నవకళ్యాణి, ఆచార్యులు డా.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బోనం కుండలతో బైలెల్లిండ్రు..



నారాయణపేటలో పోల్కమ్మ దేవికి బోనం ఎత్తిన కుర్వ కులానికి చెందిన మగవాళ్లు

సాధారణంగా బోనాలంటే పట్టువస్త్రాలు ధరించి, నిండుగా అలంకరించుకున్న పడతులు తలపై పసుపు, కుంకుమ పూసిన కుండలను పెట్టుకొని ఊరేగింపుగా రావడం చూస్తుంటాం. మగవాళ్లు బోనాలు ఎత్తుకోవడం మాత్రం చాలా అరుదు. నారాయణపేటలో మంగళవారం ఈ దృశ్యం సాక్షాత్కరించింది. పట్టణంలోని కుర్వ కులానికి చెందిన మగవాళ్లు స్థానిక జంగిడిగడ్డ వద్దగల పోల్కమ్మదేవికి బోనం కుండల నైవేద్యంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, మోనప్పగుట్ట, కుర్వగేరి, హాజీఖాన్‌పేట కుర్వవీధికి చెందిన కుర్వ వర్గీయులైన మగవాళ్లు అంబలి, అన్నం నైవేద్యంతో బోనం కుండలను ఎత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య పట్టణ ప్రధాన వీధుల గుండా బయలుదేరి జంగిడిగడ్డ పోల్కమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాన్ని గుడి ముందు కుంభం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అక్కడ పోసిన అంబలిని మళ్లీ కుండల్లోకి ఎత్తుకొని పట్టణ శివార్లలో నిలిపిన గొర్రెల మందల వద్దకు తీసుకెళ్లి వాటిపై చల్లారు. తిరిగి సాయంత్రం మళ్లీ బోనం కుండలతో పోల్కమ్మ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఉన్న ఊరిని విడిచి గొర్రెల మందలతో వివిధ రాష్ట్రాలకు వలస వెళ్తుంటామని, తిరిగి వచ్చేవరకు తమ కుటుంబాలను, గొర్రెలను చల్లగా చూడాలని కోరుతూ ఇలా మహిళలకు బదులుగా తాము బోనం ఎత్తుతామని ఆ కులపెద్ద కుర్వ పెద్ద కిష్టప్ప 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

- న్యూస్‌టుడే, నారాయణపేట

నవోదయ క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల విజేతలు వీరే

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో రెండ్రోజులుగా నిర్వహించిన తెలంగాణ విద్యాలయాల క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ - ఎగ్జిబిషన్ 2017-18 పోటీలు మంగళవారం సాయంత్రం ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలైన మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, మెదక్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్(కుమురంభీం)జిల్లాలకు చెందిన అథ్లెటిక్స్, సైన్స్ ఎగ్జిబిషన్‌కు దాదాపు 155 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల వివరాలను విద్యాలయం ప్రిన్సిపల్ బి.చక్రపాణి, పీఈటీలు మోహన్‌రావు, శైలజ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

అండర్-19 బాలుర విభాగం షాట్‌పుట్‌లో పరశురాం ద్వితీయస్థానం, లాంగ్ జంప్‌లో కె.పరశురాం తృతీయ స్థానంలో నిలవగా

200 మీటర్ల పరుగులో ఎం.ప్రవీణ్‌కుమార్ ద్వితీయ స్థానం సాధించారు. డిస్క స్త్రోలో కె.పరుశరాం ద్వితీయ స్థానం సాధించారు.

అండర్ - 19 బాలికల విభాగం లాంగ్‌జంప్‌లో బీసీ.మహేశ్వరి ద్వితీయ, డిస్కస్‌త్రోలో డి.అఖిల ద్వితీయ, 800 మీటర్ల పరుగుపందెంలో టి.గౌతమి ప్రథమ, 200 మీటర్ల పరుగుపందెంలో బి.నిహారిక ప్రథమ, షాట్‌పుట్‌లో మహేశ్వరి ద్వితీయ, ట్రిపుల్ జంప్‌లో మహేశ్వరి ద్వితీయ, అయిదు కిలోమీటర్ల పరుగుపందెంలో డి.అఖిల ప్రథమ స్థానం సాధించారు.

అండర్-14 బాలుర విభాగంలో షాట్‌పుట్‌లో ప్రశాంత్‌నాయక్ ద్వితీయ, 600 మీటర్ల పరుగుపందెంలో ప్రశాంత్‌నాయక్ ప్రథమ, 800 మీటర్ల పరుగుపందెంలో చంటి ప్రథమ, హైజంప్‌లో చింటూ ద్వితీయ, డిస్క్‌త్రోలో ఆర్.ప్రశాంత్‌నాయక్ ప్రథమ స్థానం సాధించారు.

అండర్-17 బాలుర విభాగం షాట్‌పుట్‌లో శివ ప్రసాద్‌రెడ్డి ప్రథమ, హైజంప్‌లో ఎం.జగపతినాయక్ ద్వితీయ, 100 మీటర్ల పరుగుపందెంలో దినేష్ ప్రథమ, మూడు కిలోమీటర్ల పరుగుపందెంలో ఎం.జగపతినాయక్ తృతీయ, డిస్క్‌త్రోలో కె.శివప్రసాద్‌రెడ్డి ప్రథమ స్థానం సాధించారు.

అండర్-17 బాలికల విభాగం షాట్‌పుట్‌లో నిఖిత ద్వితీయ, జావెలిన్‌త్రోలో పి.నిఖిత ప్రథమ, మూడువేల మీటర్ల పరుగుపందెంలో ఎస్.పూజ ప్రథమ, అయిదు కిలోమీటర్ల నడకలో ఎం.సాత్విక ప్రథమ స్థానం సాధించారు.

ఓపెన్ బాలికల విభాగం మూడువేల మీటర్ల పరుగుపందెంలో ఎస్.పూజ ద్వితీయ స్థానం సాధించారు.

ఇంటింటా మొక్కలు నాటడంలో సున్నా : కలెక్టర్



మండల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా మొక్కలు నాటడంలో సున్నా అని, ఈ లోటును భర్తీ చేసి లక్ష్యసాధనకు కార్యోన్ముఖులు కావాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ నుంచి జిల్లాలోని 26 మండలాల ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులతో తెలంగాణకు హరితహారం, ఇంటింటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలపై దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవోలు రోజువారీగా సంబంధిత అధికారులతో సమీక్షించుకోవాలని సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం నమోదైన మండలాల్లో మొక్కలు నాటాలన్నారు. నారాయణపేటలో 15శాతం అధికంగా వర్షం కురిసినట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి సీహెచ్.గంగారెడ్డి, డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, చేనేత జౌళిశాఖ ఏడీ తిరుమలరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వారసులుగా తల్లిదండ్రుల పేరు నిలపాలి

మహబూబ్‌నగర్ అర్బన్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ చనిపోయిన 18 మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లోని వారి వారసులకు కారుణ్య నియామకం కింద మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన వారికి మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లుతో కలిసి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారసులుగా తల్లిదండ్రుల పేరు నిలపాలని ఉద్యోగాలు పొందిన వారికి సూచించారు. కలెక్టరేట్ ఏవో ప్రేమ్‌రాజ్, ఏబీ విభాగం సిబ్బంది జస్వంత్, చైతన్య, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు దివ్యాంగుల సహాయ ఉపకరణాల నమోదుకు శిబిరం

కలెక్టరేట్, న్యూస్‌టుడే : దివ్యాంగుల సహాయ ఉపకరణాలకు బుధ, గురువారాల్లో ప్రత్యేకంగా నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు స్త్రీ, శిశు మహిళా సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు చక్రాల సైకిళ్లు, వీల్ ఛైర్లు, చంక కర్రలు, అంధుల చేతికర్రలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు, రోలేటర్స్, వాకర్స్, చేతికర్రలు మొదలైన ఉపకరణాల పంపిణీకి ఆలింకో, కాన్పూరు వారిచే దివ్యాంగులకు ఈ నెల 23న బుధవారం నారాయణపేటలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో, ఈ నెల 24న గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హైస్కూల్‌లో ఈ నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులు వారి సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఆహారభద్రతకార్డు నకలుతో పాటు 3 ఫొటోల చొప్పున తీసుకుని ఈ శిబిరంలో పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

సబలలో అర్హులైన బాలికలను గుర్తించాలి

పాలమూరు, న్యూస్‌టుడే : మహిళా శిశు సంక్షేమం ద్వారా తిరిగి సబల పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు, అందుకు అర్హత కలిగిన బాలికలను గుర్తించి జాబితాలను తనకు సమర్పించాలని మహిళా శిశు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమశాఖ జిల్లా అధికారి గోవిందరాజులు ఐసీడీఎస్ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవోలు, పర్యవేక్షకులతో సమీక్ష నిర్వహించారు. గతంలో ఉన్న సబల పథకాన్ని మధ్యలో కొన్నేళ్ల పాటు ప్రభుత్వం నిలిపేసిందని, కాని ఇప్పుడు తిరిగి ప్రవేశపెడుతున్నందున వెంటనే లబ్ధిదారుల వివరాలను సేకరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేయాలన్నారు. అనంతరం ఆగాఖాన్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసే జియోట్యాగింగ్‌పై వారు చర్చించారు. కార్యక్రమంలో సీడీపీవో రేణుక, కార్యాలయ పర్యవేక్షకులు సుజాత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేతన చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించాలి



డీడీ వెంకన్నకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల వేతన చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) జిల్లా అధ్యక్షుడు పి.మురళీకృష్ణ కోరారు. మంగళవారం టీఎస్‌జీహెచ్‌ఎంఏ ఆధ్వర్యంలో జిల్లా కోశాగార డిప్యూటీ డైరెక్టర్ బి.వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ చెల్లింపులు వేగవంతంగా జరగాలి కానీ జిల్లాలో ఈ ప్రక్రియ మందకొడిగా జరుగుతోందన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జీఇఎచ్‌ఎంఏ జిల్లా కోశాధికారి జగదీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్, సుధాకర్, రాజేశ్వర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

1104 యూనియన్ ఎన్నికల శంఖారావం



అమరవీరుల స్తూపం వద్ద విద్యుత్తు ఉద్యోగులు

మహబూబ్‌నగర్ (వ్యవసాయం), న్యూస్‌టుడే : కార్మిక సంఘం ఎన్నికల్లో 1104 సంఘానికి మద్దతు ఇవ్వాలంటూ విద్యుత్ ఉద్యోగులు (1104) జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్తు భవన్ నుంచి అమరవీరుల స్తూపం వరకు ద్విచక్ర వాహనాలపై ఉద్యోగులు ప్రదర్శన జరిపారు. వచ్చే కార్మిక సంఘం ఎన్నికల్లో తమ సంఘాన్ని గెలిపించాలని ఉద్యోగ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. వచ్చే నెల 8న విద్యుత్తు కార్మిక సంఘాల ఎన్నికల్లో కార్మికులు, ఉద్యోగులు తమ సంఘాన్ని గెలిపించాలని వారు పేర్కొన్నారు. జిల్లా సంఘం అధ్యక్షులు రాంచందర్‌నాయక్, నాయకులు నీలకంఠం, బాస్కర్, పాండునాయక్, శ్రీనివాసులు, రాఘవులు, సుజాత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని విద్యుత్తు కార్యాలయాలకు వెళ్లి కార్మికులను కలిశారు. ఇంతకు ముందు కార్మికులకు చేసినా సహాయాన్ని వారు ఈ సందర్భంగా వివరించారు.

విద్యార్థుల్లో సమైక్యతా భావనను పెంచాలి



మాట్లాడుతున్న లక్ష్మణసింగ్ ఠాకూర్

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దేశ సమైక్యతా భావాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆర్యసమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణసింగ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని ఆర్యసమాజ మందిరంలో శ్రావణ వేద సప్తాహం- యజుర్వేద పారాయణ మహాయజ్ఞం ముగింపును ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లక్ష్మణసింగ్ ఠాకూర్‌తోపాటు రాష్ట్ర, జిల్లాప్రతినిధులు భరద్వాజ్ నారాయణరావు, సీహెచ్.చంద్రయ్య, రాంచంద్రకుమార్, డా.మురళీధర్ మాట్లాడారు. నేటి సమాజంలో శాంతి, సహకార జీవనం లోపిస్తుందని పేర్కొన్నారు. నైతిక విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతకుముందు నిర్వహించిన సామూహిక యజ్ఞంలో వేద మంత్రోచ్ఛారణ ఆకట్టుకుంది. ఆర్యసమాజ్ ప్రతినిధులు అశోక్‌కుమార్ సాఖరే, ఘన్‌శ్యామ్‌దేవ్‌జీ, డి.రాములు, నర్సింహ్మారెడ్డి, సుభాష్‌గుప్తా, దత్తూరావు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలుపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో పత్తి పంట విస్తీర్ణం ఈ ఏడాది గణనీయంగా పెరిగిందని, పత్తి కొనుగోలుపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన హైదరాబాదు నుంచి జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారులు జిల్లాలో పంటల విస్తీర్ణం సమగ్ర వివరాలు సేకరించాలన్నారు. పత్తి దిగుబడి అంచనాలు సిద్ధం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత, ఏవోలు, జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ ఎం.భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.